

టీటీడీ లడ్డూల్లో రసాయనాలు కలిశాయనే విషయం తేటతెల్లమవ్వడంతో వైసీపీ నేతలు అవాకులచవాకులు పేలుతున్నారు. కల్తీ నిజమని తేలడంతో వైసీపీ నాయకులే ముఖ్యమంత్రి చంద్రబాబుపై అసభ్యకర పోస్టులు పెడుతూ, మార్ఫింగ్ ఫోటోలు, డీప్ ఫేక్ వీడియోలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తూ ప్రజల దృష్టిలో మరింత దిగజారుతున్నారు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



గురువారం 05.03.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 317 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# మోదీ మరో రికార్డు..

## 30 మిలియన్ల ఫాలోవర్లు




**న్యూఢిల్లీ(జర్నలిస్ట్ ఫైల్) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకున్నారు. వీడియో షేరింగ్ ప్లాట్ఫామ్ యూట్యూబ్ లో ఆయన చానెల్ 3 కోట్ల సబ్ స్క్రైబర్ల మైలురాయిని దాటింది. దీంతో ప్రపంచంలోని ప్రస్తుత, మాజీ దేశాధినేతల్లో యూట్యూబ్ లో అత్యధిక సబ్ స్క్రైబర్లు కలిగిన నేతగా ఆయన తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు. ఈ ఘనతతో డిజిటల్ కమ్యూనికేషన్లో మోదీకి ఉన్న పట్టు స్పష్టమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇతర నేతలతో పోలిస్తే మోదీ భారీ ఆధిక్యంలో ఉన్నారు.

ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్న బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోలో నారోకు కేవలం 66 లక్షల మంది సబ్ స్క్రైబర్లుమాత్రమే ఉన్నారు. ఇది మోదీ సబ్ స్క్రైబర్ల సంఖ్యలో దాదాపు నాలుగో వంతు మాత్రమే. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో పోలిస్తే ప్రధాని మోదీకి ఏకంగా ఏడు రెట్లు ఎక్కువ మంది సబ్ స్క్రైబర్లు ఉండటం గమనార్హం. దేశీయంగా చూస్తే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ యూ ట్యూబ్ చానెల్ కన్నా మోదీ చానెల్కు సుమారు మూడు రెట్లు ఎక్కువ మంది సబ్ స్క్రైబర్లు ఉన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీల అధికారిక చానెళ్ల కన్నా కూడా మోదీ వ్యక్తిగత చానెల్ సబ్ స్క్రైబర్లునాలుగు రెట్లు అధికంగా ఉన్నారు. కొన్ని రోజుల క్రితమే (ఫిబ్రవరి 26న) ప్రధాని మోదీ ఇన్స్టాగ్రామ్లో 10 కోట్ల (100 మిలియన్ల ఫాలోవర్ల మార్కును అధిగమించారు. ఈ ఘనత సాధించిన తొలి ప్రపంచ నేతగా ఆయన రికార్డు సృష్టించారు.

2014లో ఇన్స్టాగ్రామ్లో చేరిన మోదీ, గత దశాబ్ద కాలంలో ప్రపంచనేతల్లో అత్యంత చురుకైన, విస్తృతమైన ఫాలోయింగ్ ఉన్న ఖాతాను నిర్మించుకున్నారు. ఈ ప్లాట్ ఫామ్ లో రెండో స్థానంలో ఉన్న డొనాల్డ్ ట్రంప్ కు 43.2 మిలియన్ల ఫాలోవర్లు ఉండగా, మోదీకి ఆయన కన్నా రెట్టింపు ఫాలోవర్లు ఉన్నారు. మిగతా 2లో...

# 20 నెలల్లో 6.28 లక్షల ఉద్యోగాలు కల్పించాం

- ప్రపంచంలో పేరున్న పరిశ్రమలు రాష్ట్రానికి తీసుకొస్తున్నాం
- పారిశ్రామికవేత్తలు వెళ్ళిపోతున్నారంటూ వైసీపీ దుష్ప్రచారం
- గత పాలకులు మెడికల్ కాలేజీలకు భూమిని చూపించలేదు
- పీపీపీ విధానంలో నిర్మిస్తే అది ప్రైవేట్ పరం కాదు...ప్రభుత్వ ఆధీనంలోని ఆస్తి
- గత పాలనలో ఎక్సైజ్‌లో అతిపెద్ద కుంభకోణం



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక 20 నెలల్లో 6.28 లక్షల మందికి ఉద్యోగాల కల్పించామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఈ మేరకు ఎంఎస్ఎంఈలో 2.48 లక్షలు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 1.46 లక్షలు, పరిశ్రమల్లో 95 వేలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో 64 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని వివరించారు. మెగా డీఎస్సీ, పోలీసు కానిస్టేబుళ్లు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు 30,500 కల్పించామని తెలిపారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చామని.. అంతకంటే ఎక్కువ ఉద్యోగాలే కల్పించి హామిని నిలబెట్టుకుంటామని ఉద్ఘాటించారు. ఇందుకోసం ఓ కమిటీని కూడా నియమించామని అన్నారు. పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఐటీ, ఉద్యోగాల కల్పన, వైద్య, విద్య తదితర రంగాలపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు.

**గత పాలన లో యువత పొరుగు రాష్ట్రాలకు వలస పోయింది :** అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...'2019-24 మధ్య ఏపీ బ్రాండ్ పూర్తిగా దెబ్బతిన్నది. జాకీ, అమర్ రాజా, లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ లాంటి కంపెనీలు రాష్ట్రాన్ని వదిలిపెట్టి పోయాయి. వైసీపీ ఉన్నంత వరకూ ఏపీకి తిరిగి రామని చెప్పి మరీ ఆ కంపెనీలు వెళ్లిపోయాయి. పూర్తిగా నెగెటివ్ ఇమేజ్‌ని సృష్టించి గత పాలకులు వెళ్లారు. 2019-20 నుంచి 2023-2024 ఆర్థిక సంవత్సరంలో 913 కంపెనీలు మూతపడినట్టు ఆర్బీఐ నివేదికలో పేర్కొంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే చిరునామా ఏపీ ఉండేది. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ ఉంది. 26 పాలసీలతో వేగంగా పెట్టుబడులకు అనుమతులు ఇస్తున్నాం. పర్యాటకానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు కూడా ఏర్పాటు చేస్తున్నాం. అలాగే పారిశ్రామిక ప్రోత్సాహకాలను కూడా రూ.210 కోట్ల మేర విడుదల చేశాం. ఇటీవల విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వాటిద్వారా 16 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లు అభివృద్ధి చేస్తున్నాం. 2047కు 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీ తయారవుతుంది. విశాఖ ఐటీ, జీసీసీల కేంద్రంగా తయారవుతుంది. ఎవరూ ఊహించనన్ని పెట్టుబడులు విశాఖకు వచ్చాయి' అని ముఖ్యమంత్రి అన్నారు.

**పేరున్న పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయి :** 'అమరావతికి క్వాంటం లాంటి ఎకోసిస్టం వస్తోంది. తిరుపతిని కూడా స్పేస్, ఎలక్ట్రానిక్స్, డిఫెన్సు పరిశ్రమలతో అభివృద్ధి చేస్తాం. మిగతా 2లో...

# ఐటీ గ్లోబల్ మ్యాప్‌లో విశాఖపట్నం!

- ఐటీ గ్లోబల్ మ్యాప్‌లో విశాఖపట్నం నిలపబోతున్నాం!
- ఒక్క ఐటీ రంగంలోనే 5లక్షల ఉద్యోగాల కల్పన మా లక్ష్యం
- 99 పైసలకే భూమి విషయంలో టీమ్ -11 అనవసర రాద్ధాంతాం
- గూగుల్, కాగ్నిజెంట్, టిసిఎస్, ఆసిప్ అడ్రస్ లేని కంపెనీలా?
- గతంలో ఎనర్జీ, ఐటీ కంపెనీలపై ఒక యుద్ధమే ప్రకటించారు
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఐటీ రంగంలో విశాఖపట్నాన్ని గ్లోబల్ మ్యాప్ లో పెట్టబోతున్నాం. ఐదేళ్లలో ఒక్క ఐటీ రంగంలోనే విశాఖ కేంద్రంగా 5లక్షల ఉద్యోగాలు కల్పించాలని ముఖ్యమంత్రి నాకు లక్ష్యాన్ని నిర్దేశించారు. మిగతా 2లో...

## విశ్వవిద్యాలయాల్లో ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు !

విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా 3,371 అధ్యాపక పోస్టులు

నూతన నోటిఫికేషన్‌కు కూటమి ప్రభుత్వం నిర్ణయం

వచ్చే మూడు నెలల్లో యుద్ధప్రాతిపదికన ఖాళీలను భర్తీచేస్తాం

శాసనమండలిలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

2 లో

## రాజ్యసభకు నితిన్ నబీన్...

# అభినందనలు తెలిపిన పీవీఎన్ మాధవ్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రానున్న రాజ్యసభ ఎన్నికల్లో బిహార్ రాష్ట్రం నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ను అభ్యర్థిగా పార్టీ కేంద్ర కమిటీ ఎంపిక చేయడంపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నితిన్ నబీన్‌కు రాజ్యసభ అభ్యర్థిత్వం దక్కడం పార్టీ కృషికి గుర్తింపుగా భావిస్తున్నామని తెలిపారు. పార్టీ సిద్ధాంతాల పట్ల అంకితభావంతో పనిచేస్తూ బిహార్ రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు విశేషమని కొనియాడారు. జాతీయ స్థాయిలో పార్టీకి సమర్థ నాయకత్వం అందిస్తున్న నితిన్ నబీన్ రాజ్యసభకు వెళ్లడం ద్వారా పార్లమెంట్‌లో ప్రజా సమస్యలను సమర్థంగా ప్రస్తావిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. యువతకు ప్రేరణగా నిలిచే నాయకుడిగా ఆయన మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా మిగతా 2లో...

## మండలి చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టే యోచన !



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** ఏపీ మండలి చైర్మన్ పై వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు అవిశ్వాసం పెట్టే యోచనలో ఉన్నారు. వైసీపీ నుంచి ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేయగా.. మండలి చైర్మన్ మోషేనురాజు వారి రాజీనామాలను ఆమోదించలేదు. దీంతో స్పీకర్ వైఖరిపై తీవ్ర అసంతృప్తితో ఉన్న ఎమ్మెల్సీలు అవిశ్వాసం పెట్టేందుకు సిద్ధమవుతున్నాడు. మొత్తం 8 మంది ఎమ్మెల్సీలు చైర్మన్ పై అవిశ్వాసం పెట్టేందుకు మొగ్గుచూపగా.. మిగతా 2లో...

## ప్రధానమంత్రిపై దూషణ పోస్టులు...

## సైబర్ క్రైమ్‌కు బీజేపీ లీగల్ సెల్ ఫిర్యాదు

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో అభ్యంతరకర పోస్టులు చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

"రుద్రరాజు" అనే పేరుతో నడుస్తున్న ఖాతా ద్వారా ప్రధానమంత్రిపై పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు, ప్రతిష్టకు భంగం కలిగించే పోస్టులు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పోస్టులు సమాజంలో అపోహలు రేకెత్తించేలా ఉన్నాయని, వ్యక్తిగతంగా మరియు రాజకీయంగా నష్టం కలిగించే విధంగా ఉన్నాయని తెలిపారు. మిగతా 2లో...

# ఏపీ పర్యాటక రంగం ఇక 'రాష్ట్ర ఆర్థిక వృద్ధి యంత్రం'

- శాసనసభలో మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** గత ఐదేళ్ల విధ్వంసం నుంచి పర్యాటక, సాంస్కృతిక రంగాలను గట్టెక్కించి ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. బుధవారం శాసనసభలో పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖలపై జరిగిన చర్చకు ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ఏపీ పర్యాటక రంగం ఇక 'రాష్ట్ర ఆర్థిక వృద్ధి యంత్రం'గా అభివర్ణించారు.

**పర్యాటక రంగంలో విప్లవాత్మక మార్పులు:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించారని, దీనివల్ల ఇన్వెస్టర్లకు జీఎస్టి, స్టాంప్ డ్యూటీ మినహాయింపులు, క్యాపిటల్ సబ్సిడీలు లభిస్తున్నాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ క్రమంలో 20 నెలల కాలంలో 117 అవగాహన ఒప్పందాల ద్వారా రూ.19,693 కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. అందులో 27 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ అనుమతులు లభించాయని తద్వారా 1,22,637 మంది యువతకు ఉద్యోగ అవకాశాలకు మార్గం ఏర్పడిందన్నారు. ప్రస్తుతం రూ.6681 కోట్ల విలువైన ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 5 ఏళ్లలో 50వేల గదులు ఏర్పాటు చేయాలని లక్ష్యం నిర్ణయించగా 2025-26 నాటికి 5,232 బ్రాండెడ్ స్టార్ కేటగిరీ గదుల నిర్మాణానికి అనుమతులు ఇచ్చామన్నారు. దేశవ్యాప్తంగా 11,272 రూమ్స్ ఏర్పాటైతే మూడింట ఒక వంతు హోటళ్లు ఏపీలోనే ఏర్పాటు కావడం కూటమి ప్రభుత్వంపై నమ్మకానికి నిదర్శనమని, ప్రభుత్వానికి దక్కిన గౌరవంగా అభివర్ణించారు. పర్యాటక శాఖను కేవలం వినోద సాధనంగా కాకుండా, రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కీలకమైన 'గ్రోత్ ఇంజిన్'గా తీర్చిదిద్దామన్నారు. 2047 నాటికి ఏపీని గ్లోబల్ టూరిజం హబ్‌గా నిలబెట్టే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడం కోసం విదేశీ పర్యాటకుల రాకలో టాప్ -10 రాష్ట్రాల్లో ఏపీని అగ్రపథాన నిలిపేందుకు కంకణబద్ధులై ఉన్నామన్నారు. విదేశీ పర్యాటకుల గమస్థానంగా ఏపీని తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. దేశీయ పర్యాటకుల రాకలో ఏపీ 4వ స్థానంలో ఉందన్నారు. త్వరలోనే మొదటి రెండు స్థానాల్లో నిలబెట్టడమే తమ లక్ష్యమన్నారు. పర్యాటక రంగంలో అడ్వెంచర్ స్పోర్ట్స్ గైడ్ లైన్స్, హోమ్ స్టే మరియు బ్రెడ్, బ్రేక్ ఫాస్ట్, ఉపాధి, క్యారవాన్, ల్యాండ్ అలాట్ మెంట్ తదితర పాలసీ లతో వినూత్న ఆవిష్కరణలకు నాంది పలికామన్నారు. -3లో...



# పెండింగ్ రెవెన్యూ కేసులు పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ

- పెండింగ్ లో 32,970 రెవెన్యూ కేసులు
- పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ
- కుమ్మక్కయిన అధికారులపై చర్యలు
- శాసనసభలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో 10.2.2026 నాటికి 32,970 రెవెన్యూ కేసులు పెండింగ్ లో ఉన్నాయని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. 2005 వరకు 4 కేసులు మాత్రమే పెండింగ్‌లో ఉండగా, 2006 నుండి 2010 వరకు 204 కేసులు, మిగతా 2లో...

# మంత్రి సత్యకుమార్ నిబద్ధతతో పనిచేస్తున్నారు

- ప్రజారోగ్య భద్రత కోసం కూటమి ప్రభుత్వం ప్రాధాన్యంపై ఎమ్మెల్యేల హర్షం
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో అసుపత్రుల్లో వైద్య సేవల మెరుగు
- వైద్య ఆరోగ్య శాఖకు నిధుల కేటాయింపును బలపరిచిన ఎమ్మెల్యేలు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ప్రజారోగ్య సంక్షేమానికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని పలువురు ఎమ్మెల్యేలు ప్రశంసించారు. 2026-27 బడ్జెట్లో వైద్య, ఆరోగ్య శాఖకు రూ. 19,305.93 కోట్లు కేటాయించడాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తున్నామని, అభినందిస్తున్నామని వెల్లడించారు. గత వైకాపా ప్రభుత్వం రాష్ట్ర ఆరోగ్య రంగాన్ని ఐసీయూలో పెట్టగా కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలవల్ల ప్రస్తుతం అసుపత్రుల్లో ఓపీ, ఐపీ, ఇతర వైద్య సేవలు మెరుగుపడుతున్నాయని కొనియాడారు. ముఖ్యంగా 'ప్రివెన్షన్ హెల్త్ యాక్టివిటీస్'కు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర శాసనసభలో బుధవారం బడ్జెట్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖకు జరిగిన కేటాయింపుల అంశంపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ పీపీపీ విధానంలో ప్రభుత్వ వైద్య కళాశాలలు నడపడంవల్ల వైద్య సేవలు మెరుగుపడతాయని, ఎంబీబీఎస్ సీట్లు పెరగడం ద్వారా విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుదని పేర్కొన్నారు. వీటిపై యాజమాన్య హక్కులు ప్రభుత్వం వద్దనే ఉంటాయని తెలిపారు. ఫీజులపై ప్రభుత్వ నియంత్రణ ఉంటుందన్నారు. గుజరాత్, జార్ఖండ్ తో పాటు పలు రాష్ట్రాల్లో పీపీపీ విధానంలో ఇప్పటికే వైద్య కళాశాలలు నడుస్తున్నాయన్న విషయాన్ని వైకాపా నేతలు గ్రహించాలని, అసత్య ప్రచారాలు చేయడం తగదని మండిపడ్డారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ నిబద్ధతో వైద్య ఆరోగ్య శాఖ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అభినందించారు. మిగతా 2లో...

# విద్యార్థులు మంచి భాషను అలవర్చుకోవాలి



- గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** విద్యార్థులు సంస్కారవంతమైన మంచి భాషను అలవర్చుకోవాలనీ, మంచి వాక్చాతుర్యం వల్ల ఉత్తను నాయకుడిగా ఎదిగే అవకాశం ఉందని గాజువాక శాసన సభ్యులు, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఆసెంబ్లీ సందర్శన కార్యక్రమానికి విశాఖపట్నంలోని పెన్ స్కూల్ విద్యార్థులు హాజరయ్యారు. బుధవారం ఉదయం ఈ స్కూలు కు చెందిన 120 నుంది విద్యార్థులు, టీచర్లు వెలగపూడిలోని ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీని సందర్శించారు. అసెంబ్లీలో జరిగే ప్రశ్నోత్తరాలు కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. అసెంబ్లీలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రసంగాన్ని ఆలకించారు. ఈ సందర్భంగా గాజువాక, విశాఖ సౌత్, అనక పల్లి శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, వంశీ కృష్ణ శ్రీనివాస్, కొణతాల రామకృష్ణలతో అసెంబ్లీ ఎదుట విద్యార్థులు ఫొటోలు దిగారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చదువుతోపాటు మంచి సంస్కారాన్ని, స్పీకింగ్ స్కిల్స్ను అలవర్చుకోవాలని, అప్పుడే అన్నింటా రాణింపు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మంచి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలంటే మంచి భాషానై పుణ్యం తప్పని సరని హితవు చెప్పారు. విశాఖపట్నం నుంచి అసెంబ్లీని చూసేందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులతో పాటు పెన్ స్కూలు ఉపాధ్యాయులు భవ్య, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ నుంచి అడ్మిషన్స్ విభాగం మేనేజర్ శిరీష పాల్గొన్నారు.

# బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో అడవి తక్కెళ్లపాడు టిడ్కో గృహ సముదాయంలో ఉచిత మహిళా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు జరిగిన ఈ శిబిరానికి మహిళల నుంచి విశేష స్పందన లభించింది.

జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శనక్కాయల రాధా మాధవి ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు ప్రోత్సాహంతో ఈ కార్యక్రమం జరిగింది. వైద్య బృందం సుమారు వందమంది మహిళలను పరీక్షించి, వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. కొంతమందికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు మహిళలు తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా నిరంతర వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మహిళా సాధికారతకు ఆరోగ్యం ప్రధాన ఆధారం అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు అడ్వకేట్ స్వాతి పల్లెబోయిన, జిల్లా ప్రధాన కార్యదర్శి కటారి పద్మజ, జిల్లా కార్యదర్శి పరిపాటి రాధికా, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాసరావు, మాజీ ఉపాధ్యక్షులు ఆవుల రామకోటేశ్వరరావు, దాక్షిణ్యా విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ టీవీ రావు, మండల అధ్యక్షులు కంచర్ల రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆట, పాటల సందడితో ఏపీ జేఏసీ అమరావతి మహిళా దినోత్సవ వేడుకలు



**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీ జేఏసీ అమరావతి స్టేట్ ఉమెన్ కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు విజయవాడలో ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి. విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయం (మాంటిసోరి కళాశాల) ప్రాంగణంలో బుధవారం, గురువారం రెండు రోజుల పాటు వివిధ క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నారు.

విజయవాడ, గుంటూరు ప్రాంతాల శాఖాధిపతులు, ఎన్టీఆర్ జిల్లా కార్యాలయాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను సందడిగా మార్చారు. బుధవారం జరిగిన ఇండోర్ క్రీడా పోటీలలో క్యారమ్స్, షటిల్, చెస్ వంటి ఆటలతో పాటు లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, స్కిప్పింగ్, బాల్ గేమ్స్, కప్ బెలూన్ తదితర వినోదాత్మక పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**7న రాష్ట్ర స్థాయి మహిళా దినోత్సవ వేడుకలు :** మార్చి 7వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర స్థాయి మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఏ. సూర్యకుమారి ఐఏఎస్, ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్. ఇలక్కియ ఐఏఎస్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.


ఈ సందర్భంగా ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, అసోసియేట్ చైర్మన్ టి. విఫణిపేర్రాజు, కోశాధికారి తిమ్మసర్తి నాగేశ్వరరావు సంయుక్త ప్రకటనలో మహిళా దినోత్సవం కేవలం ఉత్సవం మాత్రమే కాదని, మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, గౌరవం వంటి అంశాలపై చైతన్యం కలిగించే ఉద్యమ దినమని పేర్కొన్నారు.

మహిళలు విద్య, ఉపాధి, నాయకత్వ రంగాల్లో మరింత ముందుకు రావాలంటే ప్రభుత్వ విధానాలు బలపడాల్సిన అవసరం ఉందని, మహిళల ఐక్యతే సమాజ అభివృద్ధికి బలమైన ఆధారం అని వారు తెలిపారు.

విజయవాడ, గుంటూరు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులంతా శనివారం జరిగే రాష్ట్ర స్థాయి వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొని మహిళా ఐక్యతను చాటి, రాష్ట్ర స్థాయి మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఫ్యాక్షన్ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టాల్సిందే...!

- 2004లో వైఎస్ సీఎం అయ్యాక రాష్ట్రంలో మారణహోమం
- తోట చంద్రయ్య కుటుంబానికి న్యాయం చేసేందుకే బిల్లు
- శాసనసభలో నియామకాల సవరణ బిల్లును ప్రతిపాదించిన మంత్రి లోకేష్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** పల్నాడులో బీసీ నాయకుడు తోట చంద్రయ్యను అతి కిరాతకంగా హతమార్చిన ఆనాటి విజువల్స్ ఏపీలోనే కాదు, భారతదేశంలోని చాలామంది ప్రజలు చూశారు. వీడియో రికార్డు కూడా ఉంది. అటువంటి చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని మేము నిర్ణయించాం. ఫ్యాక్షన్ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టేందుకే ఈ బిల్లు తెస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ పబ్లిక్ సర్వీసు నియామకాల సవరణ బిల్లును మంత్రి లోకేష్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఈ విషయమై కేవలం టీడీపీలోనే కాకుండా కూటమిలో ఉన్న జనసేన, బీజేపీ నాయకులతో కూడా చర్చించాం. కేబినెట్ లో కూడా పవనన్నతో మాట్లాడితే ఆయన ఇది మంచి నిర్ణయమని అన్నారు. ఫ్యాక్షన్ లో చనిపోయిన వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పిస్తే, వారి జోలికిరావడానికి ప్రత్యర్థులు భయపడతారని భావించి కేబినెట్ లో చర్చించి ఈ బిల్లు తీసుకువచ్చాం. కేబినెట్ ఆమోదం తెలిపింది. శాసనసభకు తీసుకువచ్చాం. 2025 సెప్టెంబర్ లో ఈ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. బీసీ బిడ్డకు ఉద్యోగం ఇవ్వాలని మేం కౌన్సిల్ కు బిల్లు పంపిస్తే కావాలని అక్కడ ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. బిల్లును వారు మండలిలో తిరస్కరించినా, నిబంధనలకు లోబడి మేం అసెంబ్లీలో పాస్ చేస్తామని చెప్పాం. కానీ, బిల్లుపై ఏ నిర్ణయం తీసుకోకుండా అక్కడ తొక్కిపట్టారు. దీంతో ఒక బాధ్యతగా భావించి మళ్లీ ఈ బిల్లు శాసనసభకు తీసుకొచ్చాం, దీనిని ఎవరూ ఆపలేరు. దీనిపై ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఒక్కతోట చంద్రయ్య కుటుంబానికే కాదు, ఏపీలో ఏ కుటుంబానికి ఈ విధంగా అన్యాయం జరగకూడదన్నదే మా లక్ష్యం. ఇది ఒక ఫేవర్, చారిటీ కాదు. ఇది మనందరి బాధ్యత. ఫ్యాక్షన్ కి ఫుల్ స్టాప్ పెట్టాలి. ఇలాంటి కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అందుకే ఈ బిల్లును శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించాల్సిందిగా మంత్రి లోకేష్ సహచర శాసన సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

ఏ పార్టీకి చెందిన వారైనా ఫ్యాక్షన్ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి. ఫ్యాక్షన్ అంటే రాజకీయ హత్యలు. ఒక కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీసి, పెద్దదిక్కు లేకుండా చేసి యావత్ కుటుంబాలను రోడ్డుపైకి తేవడమే ఫ్యాక్షనిస్టుల ప్రధాన లక్ష్యం. 2019-24 నడుమ కూడా ఫ్యాక్షన్ దాడులు పెద్దఎత్తున కొనసాగాయి. బలహీనవర్గాలకు చెందిన బీసీ నాయకుడు, నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడిన తోట చంద్రయ్యను 2022 జనవరి 12న నడివీధిలో మెడపై కత్తితో నరికి దారుణంగా హతమార్చారు. హత్యచేసే సమయంలో వారి నాయకుడికి జై కొడితే వదిలేస్తామని ఒత్తిడి తెస్తే... నేను చచ్చిపోయినా ఫర్వాలేదు, పసుపుజెండా వదలనని చెప్పిన వ్యక్తి తోట చంద్రయ్య. ఆనాడు జై చంద్రబాబు, జై తెలుగుదేశం అన్నందుకు అతి కిరాతకం చంపేశారని మంత్రి లోకేష్ ఆవేదన వ్యక్తంచేశారు.

అన్న ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక నేను 1983లో జన్మించా. నాకు ఊహ వచ్చినప్పటి నుంచి నేను రాజకీయాలను క్లోజ్ గా గమనిస్తూ వచ్చా. అంతకుముందు ఫ్యాక్షన్ రాజకీయాలకు ఏపీ కేరాఫ్ అడ్రస్ గా ఉండేది. 1995లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఏ పార్టీ అని చూడకుండా ఫ్యాక్షన్ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టాలనే లక్ష్యంతో ఆనాడు యుద్ధం ప్రకటించారు. ఒక పక్క ఫ్యాక్షనిజం, మరోపక్క నక్సలిజంపై పోరాడారు. 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక మొదటి రెండు సంవత్సరాల్లో 164మంది టీడీపీ కార్యకర్తలను అతిదారుణంగా, కిరాతకంగా చంపేశారు. ప్రత్యేకంగా ఉమ్మడి అనంతపురంలో ఈ మారణకాండ ఎక్కువగా జరిగింది. మా నాయకులు ఒకరువెళ్లి హత్యజరిగిన కుటుంబాన్ని పరామర్శించే లోపు మరో కుటుంబంలో హత్య జరిగిందని కబురు వచ్చేది.. అలా ఆనాడు హత్యల పరంపర కొనసాగింది. ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలు మళ్లీ ఆ మార్గంలో వెళ్లకూడదనే ఉద్దేశంతో, వారి పిల్లల కోసం చంద్రబాబు గారు హైదరాబాద్ లో ఎన్టీఆర్ మోడల్ స్కూలు ఏర్పాటుచేశారు. ఆ పిల్లలను సొంత పిల్లల మాదిరి ప్రత్యేక శ్రద్ధతో చదివించారు, మాకు కూడా అంత సమయం ఇవ్వలేదు. ఫ్యాక్షన్ దాడుల్లో చనిపోయిన వారి పిల్లలను పరామర్శించేందుకు నెలకు ఒకసారి స్కూలుకు వెళ్లి వారి బాగోగులు చూసుకునే వారు. వారికి కౌన్సిలింగ్ చేసి మీరు ఫ్యాక్షన్ లోకి వెళ్లవద్దని హితవు పలికారు. ఇటువంటి ప్రయత్నం భారతదేశంలో ఏ రాజకీయపార్టీ చేయలేదు, కేవలం ఒక తెలుగుదేశం మాత్రమే బాధ్యతగా ముందుకు తీసుకెళ్లిందని మంత్రి లోకేష్ చెప్పారు.

# మరింత విస్తృతంగా జీజీహెచ్ లో వైద్య సేవలు

- ఆసుపత్రి అధికారులతో సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో (జీజీహెచ్)లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్యులు నిబద్ధతతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా ఆసుపత్రి అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని చాంబర్లో కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, డిప్యూటీ కలెక్టర్ సి. హెచ్. సుధారాణి, సమగ్ర వైద్యశాల సూపరింటెండెంట్ డా. రమణ, ఎన్. హెచ్. ఏ డా. బి. వెంకటేశ్వర్లు, అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిపై అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఫిబ్రవరి 27వ తేదీ రాత్రి జీజీహెచ్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించామని తెలిపారు. తనిఖీ సందర్భంగా పలు అంశాలు తమ దృష్టికి వచ్చాయని చెప్పారు.

నైట్ షిఫ్టలలో విధులు నిర్వహించే విభాగాల వైద్యులు, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ (సి.ఎం.ఓ), రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ (ఆర్.ఎం.ఓ) డ్యూటీ వివరాలను సూపరింటెండెంట్ కలెక్టర్కు వివరించారు. రోజుకు ఒక సి.ఎం.ఓ విధుల్లో ఉంటారని, ఆర్.ఎం.ఓ ఆసుపత్రి క్వార్టర్స్లో ఉండి విధులు నిర్వహిస్తారని తెలిపారు. తనిఖీ జరిగిన రాత్రి అత్యవసర సేవల కారణంగా కొంతమంది డాక్టర్లు బిజీగా ఉన్నారని, డ్యూటీ డాక్టర్లు, పీజీ విద్యార్థులు, హౌస్ సర్జన్లు అందుబాటులో ఉన్నారని వెల్లడించారు.

ఆసుపత్రిలో 338 మంది శానిటేషన్ సిబ్బంది పనిచేస్తున్నారని, వారు శుభ్రత, వ్యర్థాల నిర్వహణ, దోమల నివారణ ఫాగింగ్ వంటి పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. బయోమెడికల్ వ్యర్థాలు, సాధారణ వ్యర్థాలను మూడు రకాల సంచుల్లో వేరు చేసి ప్లాంట్లకు పంపుతున్నామని చెప్పారు.

ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి చివరి నిమిషంలో తీవ్రస్థితిలో ఉన్న రోగులను జీజీహెచ్కు తరలిస్తున్నారని, రోజుకు సగటున 20 నుంచి 30 వరకు మరణాలు నమోదవుతున్నాయని వివరించారు. మహాప్రస్థానం వాహనాలు సరిపోవడం లేదని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తనిఖీ సమయంలో డ్యూటీలో లేని వైద్యులకు వివరణ కోరుతూ మెమోలు జారీ చేయాలని సూపరింటెండెంట్ను ఆదేశించారు. నైట్ షిఫ్టలలో విధులు నిర్వహించే వైద్యులు, సిబ్బంది వారపు డ్యూటీ చార్ట్ను ఒక వారంలో సమర్పించాలని, అదే వివరాలను ఆసుపత్రి ప్రాంగణంలో ప్రదర్శించాలని సూచించారు.

ఆసుపత్రి అవసరాలపై తగిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ శిబిరాల ఏర్పాట్ల పరిశీలన



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** ఈ నెల 7, 8 తేదీలలో నిర్వహించనున్న పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ కార్యక్రమాలకు సంబంధించి ప్రత్తిపాడు మరియు పొన్నూరు రూరల్ మండలం కసకర్రు గ్రామాల్లో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా నాయకత్వం పరిశీలించింది.

ప్రత్తిపాడులో కార్యక్రమ వేదికగా ఎంపికైన అక్షయ పబ్లిక్ స్కూల్ను సందర్శించిన జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, ప్రశిక్షణ కన్వీనర్ భీమినేని చంద్రశేఖర్ శిక్షణ నిర్వహణ, వసతులు, భోజన మరియు నివాస సదుపాయాలపై మండల అధ్యక్షుడు దత్త ప్రసాద్, నాయకులు రమణారెడ్డి తదితరులకు పలు సూచనలు చేశారు. శిబిరం సజావుగా సాగేందుకు విభాగాల వారీగా బాధ్యతలు కేటాయించాలని సూచించారు.

అదేవిధంగా పొన్నూరు రూరల్ మండలం కసకర్రు గ్రామంలో నిర్వహించనున్న శిబిర వేదికను కూడా జిల్లా నాయకులు పరిశీలించారు. శిక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించే విధానం, పాల్గొనేవారికి కల్పించాల్సిన సౌకర్యాలపై మండల అధ్యక్షుడు పూల కోటేశ్వరరావు మరియు స్థానిక కార్యకర్తలకు పూర్తి వివరాలు వెల్లడించారు.

ఈ రెండు పర్యటనల్లో ప్రశిక్షణ కో-కన్వీనర్ చరక కుమార్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ, కోట శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నారాయణ రెడ్డి పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని నాయకత్వం స్పష్టం చేసింది.

# ఏపీ పర్యాటక రంగం ఇక 'రాష్ట్ర ఆర్థిక వృద్ధి యంత్రం'

(మొదటి పేజీ తరువాయి)

**థీమాటిక్ సర్క్యూట్లు - మౌలిక వసతులు..కేంద్ర ప్రభుత్వ సాయం:** రాష్ట్రవ్యాప్తంగా 2 బుద్ధిస్ట్, 10 టెంపుల్, 5 బీచ్, 4 రివర్ క్రూయిజ్, 3 ఎకో, 2 సీ క్రూయిజ్, సీప్లేన్ టూరిజం సర్క్యూట్ తదితర 25కి పైగా థీమాటిక్ సర్క్యూట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రధానంగా తొట్లకొండ, బావికొండ, నాగార్జున కొండ, ఘంటసాల వంటి ప్రాంతాలను బుద్ధిస్ట్ సర్క్యూట్ లుగా చేయాలని నిర్ణయించామన్నారు. శ్రీశైలం నుండి హెలికాప్టర్ పర్యాటక సేవలను ప్రారంభించబోతున్నామన్నారు. ఇప్పటివరకు కేంద్రం నుండి రూ. 428 కోట్ల గ్రాంట్లు సాధించి శాస్కి, ప్రసాద్, స్వదేశీ దర్శన్, సీబీడీడీ తదితర స్కీమ్ ల ద్వారా అఖండ గోదావరి, గండికోట, సూర్యలంక బీచ్, అహోబిలం, అన్నవరం, సింహాచలం, బొర్రాగుహలు వంటి 8 పర్యాటక ప్రాజెక్టులు చేపట్టి ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన చేస్తున్నామన్నారు. ఏపీటీడీసీ ఆధ్వర్యంలో రూ. 115 కోట్ల వ్యయంతో 15 హరిత హోటళ్లను ఆధునీకరించి మౌలిక సదుపాయాలను మెరుగుపరిచామన్నారు. తిరుపతిని గ్లోబల్ డెస్టినేషన్ హబ్గా, విశాఖను, అమరావతిని మెగా టూరిజం హబ్గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు..పాలసీ, పార్ట్ నర్ షిప్, ప్రాసెస్ వంటి 3పీ పాలసీతో ముందుకు వెళ్తున్నామన్నారు. పాలసీ తెచ్చి ఇన్వెస్టర్లతో భాగస్వామ్యమై త్వరితగతిన అనుమతులు జారీ చేస్తున్నామన్నారు. ఏపీ బ్రాండ్ పెరిగేలా ఏడాదంతా పర్యాటక శోభ కలిగించేలా పర్యాటక ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే విశాఖ, అరకు, అనకాపల్లి ఉత్సవ్, విజయవాడ ఉత్సవ్, అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్, సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్, గండికోట ఉత్సవ్, మచిలీపట్నంలో మసూలా బీచ్ ఫెస్టివల్, కోనసీమలో ప్రభల తీర్థం, రామచంద్రాపురం, ఆత్రేయపురంలో బోట్ ఫెస్టివల్ , కొండవీడు ఉత్సవాలను ఘనంగా దిగ్విజయంగా నిర్వహించామని వివరించారు. నాడు కొండవీడు కోటకు వెళ్లేందుకు ఘాట్ రోడ్డుకు సీఎం చంద్రబాబునాయుడు 50 కోట్లు కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇటీవల నిర్వహించిన ఉత్సవం ద్వారా కొండవీటి రాజుల పరిపాలన విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపించామని, త్వరలోనే కొండవీడును నిర్వహించి ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని పర్యాటక ఉత్సవాలను నిర్వహించేందుకు సన్నద్ధమై ఉన్నామని స్పష్టం చేశారు.

**జాతీయ, అంతర్జాతీయ వేదికపై పర్యాటక వాణి :** రాష్ట్రంలోని తిరుపతి, విశాఖ, విజయవాడలో, దేశంలోని ఢిల్లీ, ముంబయిలో, అంతర్జాతీయ స్థాయిలో ఏపీ పర్యాటక గొప్పతనాన్ని తెలిపేలా రీజినల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లు నిర్వహించి ఏపీ పర్యాటక ప్రదేశాల గొప్పతనాన్ని వినిపించామని మంత్రి దుర్గేష్ అన్నారు. పలువురు శాసనసభ్యుల వినతి మేరకు 28 జిల్లాల్లో 175 నియోజకవర్గాల్లో పర్యాటక ప్రాంతాలను గుర్తించి వాటిని అభివృద్ధి చేస్తున్నామన్నారు. తగిన ప్రణాళిక, కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. దీర్ఘకాలిక పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఉదాహరణకు కంభం చెరువును ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ నిధుల సహకారంతో ఎమ్మెల్యేలు అడిగిన పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ ద్వారా అరసవిల్లి సూర్యనారాయణ స్వామి, మంగళగిరి పానకాల నరసింహ స్వామి ఆలయాలకు నిధులు కోరామన్నారు. లేపాక్షిని అద్భుత కేంద్రంగా తీర్చిదిద్దాలని డీపీఆర్ కేంద్రానికి ఇచ్చామన్నారు. కొండవీడుపై, మచిలీపట్నం బీచ్ అభివృద్ధిపై డీపీఆర్ లు కేంద్రానికి పంపించామన్నారు. త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నామన్నారు. పర్యాటక రంగాన్ని కేరళను మించిన స్థాయిలో బ్రాండింగ్ చేసేందుకు బడ్జెట్ లో నిధులు ప్రతిపాదించామన్నారు. టూరిజం ఆపరేటర్లను, డ్రైవర్ కమ్ గైడ్ కార్యక్రమం ద్వారా డ్రైవర్లను అంబాసిడర్లుగా గుర్తించామన్నారు. వారి ద్వారా పర్యాటకాన్ని ప్రజల్లోకి తీసుకెళు_న్నామన్నారు.

**ఏపీకి క్యూ కట్టిన ప్రఖ్యాత సంస్థలు :** పర్యాటక శాఖ వెబ్ సైట్ లో ఎక్కడెక్కడ భూమి అందుబాటులో ఉందో స్పష్టంగా పొందుపరిచామని ప్రైవేట్ ఇన్వెస్టర్లకు సూచించారు.

# నితిన్ నబీన్‌కు వల్లూరు జయప్రకాష్ శుభాకాంక్షలు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** రానున్న రాజ్యసభ ఎన్నికల్లో బిహార్ రాష్ట్రం నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అభ్యర్థిత్వాన్ని పార్టీ కేంద్ర కమిటీ ఖరారు చేసిన నేపథ్యంలో ఏపీ బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్నారాయణ హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీకి దీర్ఘకాలంగా సేవలందించిన నితిన్ నబీన్కు రాజ్యసభ అభ్యర్థిత్వం దక్కడం ప్రతి బీజేపీ కార్యకర్తకు గర్వకారణమని పేర్కొన్నారు. యువ నాయకత్వానికి ప్రాధాన్యతనిస్తూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే నాయకులను ముందుకు తీసుకువస్తున్న బీజేపీ కేంద్ర నాయకత్వానికి అభినందనలు తెలిపారు.

నితిన్ నబీన్ బిహార్లో పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారని, శాసనసభ్యుడిగా మరియు జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీకి మన్ననలు తెచ్చుకున్నారని అన్నారు. ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైతే పార్లమెంట్లో బీజేపీ విధానాలను బలంగా ప్రతిపాదిస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడతారని విశ్వాసం వ్యక్తం చేశారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఈ సమయంలో నిబద్ధత కలిగిన నాయకులు రాజ్యసభలో ఉండటం దేశానికి మేలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# రూపాయికి 18 పైసలు ఖర్చుతో 17 వైద్య కళాశాలల నిర్మాణం సాధ్యమా?

- జగన్ రెడ్డి అసత్య ప్రచారంపై శాసన సభలో ధ్వజమెత్తిన మంత్రి సత్యకుమార్ యాదవ్
- పిపిపి విధానంలో 610 ఎంబిబియస్ సీట్లు, 1050 పడకలు అదనంగా లభిస్తాయి
- ప్రభుత్వ వైద్య కళాశాలల్లో గత ప్రభుత్వం ఫీజులు భారీగా పెంచి ప్రైవేట్ వాటితో సమం చేసింది



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** 17 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణం విషయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైఖరిపై వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారంనాడు శాసన సభలో ధ్వజమెత్తారు. సభ్యులు శ్రీ అరిమిల్లి రాధాకృష్ణ లేవనెత్తిన ప్రధాన ప్రశ్న, ఇతర సభ్యుల అనుబంధ ప్రశ్నలకు సాక్ష్యాధారాలతో జవాబిచ్చి జగన్ రెడ్డి వైఖరిని మంత్రి ఎండగట్టారు.

ఈ 17 కళాశాలల కోసం గత ప్రభుత్వం మంజూరు చేసిన మొత్తం రూ. 8,480 కోట్ల వ్యయంలో కేవలం రూ. 1,550 కోట్లు మాత్రమే నాలుగేళ్లలో జగన్ రెడ్డి ఖర్చు పెట్టిన వాస్తవం ప్రభుత్వ రికార్డుల్లో నమోదైందని మంత్రి వెల్లడించారు. ఈ మేరకు...రూపాయిలో కేవలం 18 పైసలు మాత్రమే ఖర్చు పెట్టి ప్రతిసారి 17 కళాశాలల్ని నిర్మించినట్లు ప్రజల్ని మభ్యపెడుతున్నారని, ఇది మాజీ సిఎం అసత్య వైఖరికి నిదర్శనమని మంత్రి వ్యాఖ్యానించారు.

**పిపిపి విధానంలో 10 కాలేజీల అభివృద్ధి :** గత వైసిపి ప్రభుత్వం నిర్వాకాల కారణంగా 10 వైద్య కళాశాలల్ని పిపిపి విధానంలో రెండు దశల్లో అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని, వీటిని రెండేళ్లలో విద్యార్థులకు అందుబాటులో తీసుకొచ్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మొదటి దశలో...ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పులివెందుల వైద్య కళాశాలలు, రెండవ దశలో పార్వతీపురం, నర్సీపట్నం, పాలకొల్లు, అమలాపురం, బాపట్ల, పెనుగొండ కళాశాలలను పూర్తి చేస్తామని మంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వం కొత్త వైద్య కళాశాలల నిర్మాణానికి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద సహాయం అందించడానికి ముందుకొచ్చిందని, ఈ విషయంపై చర్చిస్తున్నామని మంత్రి అన్నారు.

**అదనపు సీట్లు, పడకలు :** కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న పిపిపి విధానం వల్ల 10 కళాశాలల్లో మొత్తం 610 ఎంబిబియస్ సీట్లు అదనంగా విద్యార్థులకు అందుబాటులోకొస్తాయని, అనుబంధ ఆసుపత్రుల్లో 1,050 అదనపు పడకలు ఏర్పాటవుతాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గత ప్రభుత్వం 420 పడకలతో ప్రతి ఏడాదీ 100 ఎంబిబియస్ ప్రవేశాలకు ప్రతిపాదించిందని, కూటమి ప్రభుత్వం 625 పడకలతో 150 ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించిందని మంత్రి అన్నారు. పిపిపి విధానంలో ఆలిండియా కోటా కింద ఎంబిబియస్ సీట్లు కేటాయించాల్సిన అవసరం లేదని ఈ కారణంగా కన్వీనర్ కోటాలో మొత్తం 110 సీట్లు పేద విద్యార్థులకు అందుబాటులోకొస్తాయని మంత్రి చెప్పారు. ఈ 10 కళాశాలలకు సంబంధించిన అనుబంధ ఆసుపత్రుల్లో 70 శాతం పడకలతో ఉచిత వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.



## కరాటే లో కెబిఎన్ విద్యార్థుల ప్రతిభ

**విజయవాడ, మార్చి 04 (జర్నలిస్ట్ ఫైల్)**

ద వరల్డ్ షాటో కాన్ కరాటే ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కరాటే పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు బ్లాక్ బెల్ట్ లు సాధించినట్లు కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె విద్యార్థులను అభినందించారు. ఆమె మాట్లాడుతూ ఫైన్ కళాశాల విద్యార్థిని ఎం.బాల సరస్వతి, ఎం. చరణ్, తేజ, గంగా పావని, ఎం.నేహా ఉల్లాల్, ఎం. అభిషేక్ 'బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్' సాధించినట్లు చెప్పారు. హిందూ హై స్కూల్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ జి.వరలక్ష్మీదేవిని అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్. రమేష్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు కూడా విద్యార్థులను అభినందించారు.

## అంగన్వాడి కార్యకర్తల అరెస్టు ప్రభుత్వానికి సిగ్గుచేటు: సీఐటీయూ



**వికోట, మార్చి 04 (జర్నలిస్ట్ ఫైల్)**

తమ న్యాయమైన డిమాండ్ల కోసం ఫిబ్రవరి 27 వ తేదీ నుంచి అంగన్వాడి కార్యకర్తలు ధర్నాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం విజయవాడలో ఉదయం ధర్నాలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలను మహిళలని కూడా చూడకుండా వాళ్ళని అరెస్టు చేయడం బాధాకరమని అన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని చిత్తూరు జిల్లా వీకోట మండలంలోని ఆశా వర్కర్లు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆశావర్కర్లు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనంగా 26 వేలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు మాట తప్పిందని అన్నారు. ప్రభుత్వం వారు చెప్పిన విధంగా అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం చెల్లించాలని లేకపోతే ఈ ధర్నాతోనే కాక రాష్ట్రవ్యాప్తంగా మళ్లీ ధర్నాలో నిర్వహిస్తామని అంగన్వాడీ కార్యకర్తలు అన్నారు.విజయవాడలో అంగన్వాడీ కార్యకర్తలను అరెస్టు చేయడం వాళ్ళని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని అంగన్వాడీ కార్యకర్తలు అన్నారు.

## ఉత్సాహంగా హోలీ వేడుకలు



**వికోట, మార్చి 04 (జర్నలిస్ట్ ఫైల్)**

పలమనేరు రోడ్డులోని దొడ్డిపల్లి సమీపంలోని ఆయిమతాజీ ఆలయంలో వికోట పట్టణంలోని సిర్వి సమాజ్ సభ్యులు కుటుంబ సమేతంగా ఘనంగా హోలీ పండుగను జరుపుకున్నారు.చెడుపై మంచికి గుర్తుగా భారతీయ సనాతన ధర్మంలో ఎంతో గొప్పగా జరుపుకునే హోలికా దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచే రాజస్థాన్ తదితర ఉత్తర భారతీయ పద్ధతుల ప్రకారం అందరూ రంగులు చల్లుకుని ఆనందభరిత వాతావరణంలో హోలీని ఆస్వాదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై షేక్ షావలి పాల్గొని పండుగ సంబరాలను వారితో ఉత్సాహంగా తిలకించారు.ఈ కార్యక్రమంలో సిర్వి సమాజ్ సభ్యులు , ఆయిమాతాజీ ఆలయ సభ్యులు , లాబూరామ్, పునారం, బాబాలాల్ రాథోడ్, చెనారం, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఫిట్ జోన్ జిమ్ క్రీడాకారిణుల ఎంపిక




**మైలవరం, మార్చి 04 (జర్నలిస్ట్ ఫైల్)**

మైలవరం ఫిట్ జోన్ జిమ్‌కు చెందిన క్రీడాకారిణులు జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యారు.69 కిలోల విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించిన ఎం. శ్రీలక్ష్మి ఈ నెల 8న చండీగఢ్‌లో నిర్వహించనున్న సర్వీస్ పవర్ లిఫ్టింగ్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన ఆమెను జిమ్ నిర్వాహకులు సన్మానించారు. అలాగే డిసెంబర్‌లో గుడివాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పతకం సాధించిన ఆశ్రిత కీర్తి ఈ నెల కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో నిర్వహించనున్న దక్షిణ భారత సబ్ జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొననున్నారు. ఆమెను కూడా అభినందించి సత్కరించారు.ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు గంటా వెంకటేశ్వర్లు, కార్యదర్శి సకల సూర్యనారాయణ, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగుబండి విశ్వేశ్వరరావు, శిక్షకుడు వెంకట్రావు క్రీడాకారిణులను అభినందించారు. జిల్లా పవర్ లిఫ్టింగ్ కార్యదర్శి వరి మల్లేశ్వరరావు, అధ్యక్షుడు బుడిపుటి వెంకట్రావు, జిమ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# కుంభాభిషేకాన్ని మహాద్భుతంగా నిర్వహిద్దాం

- దసరా ఉత్సవాల స్థాయిలో ఏర్పాట్లుండాలి
- అత్యున్నత ప్రమాణాలతో సౌకర్యాల కల్పన
- మూడు రోజుల ఆధ్యాత్మిక శోభతో సామాన్య భక్తులకే పెద్దపీట
- సమన్వయ శాఖల అధికారులు, సిబ్బందితో కంట్రోల్ రూమ్
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మార్చి 04 (జర్నలిస్ట్ ఫైల్)**

శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో మార్చి 6 నుంచి 8వ తేదీ వరకు శాస్త్రోక్తంగా, అత్యంత వైభవంగా కుంభాభిషేక మహోత్సవాన్ని మహాద్భుతంగా నిర్వహిద్దామని, దసరా ఉత్సవాల స్థాయిలో ఏర్పాట్లు ఉండాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఆగమ శాస్త్రం ప్రకారం 12 ఏళ్లకోసారి ఆలయంలోని దైవికశక్తి పునరుద్ధరణకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లపై మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమన్వయ సమావేశం జరిగింది. కలెక్టర్ లక్ష్మీశ.. పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, ఆలయ ఈవో వీకే శీనానాయక్ తదితరులు హాజరైన ఈ సమావేశంలో పవిత్ర క్రతువైన కుంభాభిషేక కార్యక్రమాలపై చర్చించి.. భక్తులకు చేస్తున్న, ఇంకా చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మొదటి రెండు రోజులు లక్ష చొప్పున, మూడో రోజున 1.5 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశముందనే అంచనాల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాల్సిన అవసరముందన్నారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ క్యూలైన్లతో పాటు అన్న ప్రసాదం, లడ్డూ ప్రసాదానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రత్యేకంగా గుర్తించి పాయింట్లలో తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లతో పాటు శానిటేషన్ ఏర్పాట్లు ఉండాలన్నారు. క్యూలైన్లలో తాగునీరు, మజ్జిగతో పాటు పులిహోర వంటి ప్రసాదాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేయడంతో పాటు సెక్టార్ల వారీగా అధికారులు, సిబ్బంది బృందాలను నియమించాలని సూచించారు. వైద్య సేవల శిబిరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ తో పాటు ప్రత్యక్ష ప్రసారానికి ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. సమన్వయ శాఖల అధికారులు, సిబ్బందితో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ వ్యవస్థను కూడా క్రియాశీలం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

**భక్తుల భద్రతకు భరోసా: సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు...**

కుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు భక్తుల భద్రతకు భరోసాకల్పిస్తూ ఏర్పాట్లు చేస్తున్నామని పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు తెలిపారు. డ్రోన్లు, సీసీ టీవీలు, ఏఐ కెమెరాలు వంటి సాంకేతికతను వినియోగిస్తామని.. పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణతో పాటు క్రౌడ్ మేనేజ్‌మెంట్‌కు ప్రణాళికాయుతంగా పనిచేయనున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

**దసరా ఉత్సవాల స్ఫూర్తితో: వీఎంసీ ధ్యానచంద్ర..**

భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని, దసరా ఉత్సవాలతో పాటు అనేక కార్యక్రమాలను చిన్న ఇబ్బంది కూడా లేకుండా విజయవంతంగా నిర్వహించిన స్ఫూర్తితో కుంభాభిషేక మహోత్స వాన్ని కూడా విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయ శాఖల అధికారులతో కలిసి పనిచేయనున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం తెలిపారు. ఆలయ ఈవో వీకే శీనానాయక్.. కుంభాభిషేక విశిష్టత, మూడు రోజుల ప్రత్యేక కార్యక్రమాలు, భక్తులకు చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. మార్చి 6న యాగశాలలో ఉదయం 8 గంటల నుండి జరిగే యాగశాల ప్రవేశం దగ్గరి నుంచి 8వ తేదీన ఉదయం 9:34 నిమిషములకు మేషలగ్నంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రధాన ఆలయ ప్రాంగణంలో జరిగే కుంభాభిషేకం క్రతువు వరకు కార్యక్రమాలను వివరించారు. పవిత్ర కార్యక్రమం కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారి కరకమలములతో జరుగుతుందన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు, గౌరవ ప్రజాప్రతినిధులు కూడా మహోత్సవానికి హాజరవుతారని.. ఈ నేపథ్యంలో కలెక్టర్ వారి మార్గనిర్దేశనంతో సమష్టి కృషితో ఆధ్యాత్మిక మహా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. మూడు రోజుల పాటు టికెట్లు లేకుండా ఉచిత దర్శనాలు ఉంటాయని, అదేవిధంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాల నేపథ్యంలో అంతరాలయం దర్శనంతో పాటు ఆర్జిత సేవలను రద్దు చేయడం జరుగుతుందని ఈవో శీనానాయక్ వివరించారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో టి.వి.సతీష్, ఆలయ ఈఈలు ఎల్.రమ, కోటేశ్వరరావు, అడిషనల్ డీసీపీ జి.రామకృష్ణ, శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, విద్యుత్, విజయవాడ నగరపాలక సంస్థ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భౌతిక దాడులు సమస్యలకు పరిష్కారం కాదు





- ప్రభుత్వాలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని అనుసరించాలి
- దివ్యాంగుల హక్కులు సాధన సమితి జాతీయ అధ్యక్షుడు కిరణ్ రాజ్ బందెల
- అంబటికి సంఘీభావం తెలిపిన దివ్యాంగులు

**విజయవాడ, మార్చి 04 (జర్నలిస్ట్ ఫైల్)**

ఇటీవల అక్రమ నిర్బంధానికి గురై విడుదలైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబును దివ్యాంగుల హక్కులు సాధన సమితి ప్రతినిధులు మంగళవారం గుంటూరులో కలుసుకుని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగుల హక్కులు సాధన సమితి జాతీయ అధ్యక్షుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ రాజ్ బందెల మాట్లాడుతూ, సమాజంలో భౌతిక దాడులు సమస్యలకు పరిష్కారం కాదన్నారు. ప్రభుత్వాలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని అనుసరించి నడుచుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని నిర్బంధాల పరంపర కొనసాగుతోందని ఆరోపించారు. ఎన్నికల హామీలను పక్కనపెట్టి ప్రశ్నించే స్వరాలను అణచివేసే చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. ఇది సమాజానికి శుభసూచకం కాదని పేర్కొన్నారు. ఎన్నికల ప్రధాన హామీలైన యాభై సంవత్సరాలకే సామాజిక పెన్షన్లు, నిరుద్యోగ భృతి అమలు కాలేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు నిత్యకృత్యాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆదేశాల మేరకు రాష్ట్ర నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు గుంటూరుకు చేరుకుని అంబటి రాంబాబుకు సంఘీభావం తెలుపుతున్నారని తెలిపారు. అందులో భాగంగా దివ్యాంగుల ప్రతిని ధులు కూడా తమ మద్దతు తెలియజేసినట్లు వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో కొండరాజు రమణయ్య, షేక్ బాబ్జి, కొమ్మిరెడ్డి శివారెడ్డి, జెర్రిపోతు చంద్రశేఖర్, శంకర్, ఉల్లం రవి, బాలు ఆదాము, రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసీతారాముల పట్టాభిషేక మహోత్సవ శోభాయాత్ర



**కర్నూలు, మార్చి 04 (జర్నలిస్ట్ ఫైల్)**

కర్నూలు నగరంలో పూజ్యపాద శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామిజీ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న 89వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం సందర్భంగా, శ్రీ సీతారాముల పట్టాభిషేక మహోత్సవ శోభాయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు యాగ కమిటీ సభ్యులు వాసు దేవయ్య, సాయిరాంలు తెలిపారు.వినాయక ఘాటు నుండి యాగశాల వరకు బుధవారం సాయంత్రం 5 గంటలకు ఈ మహోత్సవ శోభాయాత్ర ప్రారంభమవుతుందని, ఈ సందర్భంగా కర్నూలు నగరంలోని ధార్మిక, ఆధ్యాత్మిక, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నగరంలోని అన్ని ధార్మిక సంఘాలు, కుల సంఘాలు, హిందూ సంఘాలు సమష్టిగా పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేయగలరని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు తూముకుంట ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. ఈ శోభాయాత్రలో భజనలు, నామసంకీర్తనలు, కోలాటాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భక్తి కార్యక్రమాలతో ఈ యాత్ర సాగుతుందని తలిపారు. ఈ ధర్మ పరిరక్షణకై సాగుతున్న ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములై శ్రీ సీతారాముల పట్టాభిషేక శోభాయాత్రలో భక్తులు వేలాదిగా పాల్గొని శ్రీ సీతారాముల ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. ఈ సమావేశంలో ధార్మిక సంస్థల ప్రతినిధులు శివకోటి చంద్రశేఖర్, శ్రీధర్, రామిరెడ్డి, సుబ్రమణ్యం, రాఘవేంద్ర ప్రసాద్, శ్రీనివాసులు, నారాయణ, జనార్దన్ రెడ్డి, నరసింహారెడ్డి, నాగోజీరావు, డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, శివ సాయినాథ్,మురళితో పాటు వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో బీసీ రక్షణ చట్టం బిల్లు పెట్టాలి

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



హైదరాబాద్, మార్చి 04 : రాష్ట్రంలో బీసీల పై అగ్రకులాల దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అన్నారు. బీసీల సంక్షేమం, రక్షణ కోసం ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే బీసీ రక్షణ చట్టం బిల్లు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం కాచిగూడలో ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో అగ్రకులాల దాడిలో ఇటీవల జరిగిన రెండు నెలల పసిపాప మరణించిందని, ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా ఉండాలంటే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలోనే బీసీల అట్రాసిటీ రక్షణ చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏదో ఒకచోట సాంఘిక బహిష్కరణలు, కులం పేరుతో దూషించి దాడులు చేయడం, అత్యాచారాలు హత్యలు చేయడం జరుగుతున్నాయని వీటిని ఎదుర్కోవడానికి బీసీ సమాజమంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

# విజయ మిల్క్ సంస్థ నుంచి రిటైర్డ్ అవుతున్నందుకు బాధగా ఉంది

## - డిప్యూటీ డైరెక్టర్ డిఎం వలి

కర్నూలు మార్చి 04 : రిటైర్డ్ అవుతున్నందుకు బాధ లేదు గాని ఒక పెద్ద బ్రాండ్ విజయ మిల్క్ కేంద్రం నుంచి బయటకు వస్తున్నందుకు బాధగా ఉందని కర్నూలు మిల్క్ యూనియన్ అధికారి డిప్యూటీ డైరెక్టర్ డి.ఎం.వలి పేర్కొన్నారు. కర్నూలు పట్టణంలోని విజయ పాల డైరీ పరిపాలన భవనంలో మేనేజర్ వివేకానంద సమక్షంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ డిఎం వలి ను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మేనేజర్ మాట్లాడుతూ డిఎం వలి చేసిన సేవలను కొనియాడారు. క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారన్నారు. ఈ కార్యక్రమంలో వలి సతీమణి ఖుర్షీద్, ఏజెంట్లు రవీంద్ర, సుంకన్న, వెంకటస్వామి, శ్రీను, సిబ్బంది నరసింహారెడ్డి, అనంత్, రంగారావు, శేఖర్, శోభ, స్వాతి, రాజేష్, రాజు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పైపుల మార్పుకు ప్రజల సహకారం అవసరం

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

## సామాగ్రి అందిస్తే డ్రైనేజీల్లో పైప్‌లైన్ల తొలగింపు

కర్నూలు ప్రతినిధి మార్చి 04 : కర్నూలు నగరంలో డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైపుల మార్పుకు ప్రజల సహకారం అవసరమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు.మంగళవారం ఆయన ఇంజనీరింగ్, అమినిటీస్ కార్యదర్శులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, డ్రైనేజీ కాలువల్లో కలుషిత నీటి సమస్యలు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.ప్రతి అమినిటీస్ కార్యదర్శి క్షేత్రస్థాయిలో వెళ్లి అతిసారం ప్రబలకుండా ముందస్తు చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.డ్రైనేజీ కాలువల్లో నగరపాలక సంస్థకు చెందిన పైప్‌లైన్ల మార్పుకు అవసరమైన ప్రతిపాదనలను వీలైనంత త్వరగా రూపొందించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రధాన పైప్‌లైన్‌ల నుండి గృహాలకు ప్రజలు ఏర్పాటు చేసుకున్న కనెక్షన్ పైప్‌లు డ్రైనేజీ కాలువల్లో ఉన్నట్లయితే, వాటి మార్పు అవసరాన్ని సంబంధిత యజమానులకు తెలియజేయాలని సూచించారు.వారి అంగీకారంతో యజమానులు మార్పుకు అవసరమైన సామాగ్రి అందిస్తే, మున్సిపల్ సిబ్బంది వెంటనే మార్పు పనులు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైప్‌లైన్లు ఉండకుండా చూడడం అత్యంత అవసరమని తెలిపారు.కలుషిత నీటి వల్ల అతిసారం వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజల సహకారం లేకుండా ఈ పనులు పూర్తికావని, ప్రతి ఇంటి యజమాని బాధ్యతగా స్పందించి,స్థానిక సచివాలయంలో అమినిటీస్ కార్యదర్శిని సంప్రదించాలని, డ్రైనేజీ కాలువల్లో తాగునీటి కనెక్షన్ పైప్‌లైన్ల మార్పునకు అవసరమైన సామాగ్రి అందించాలని కమిషనర్ కోరారు.కాన్ఫరెన్స్‌లో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

# పన్నులతోనే ప్రగతి

## నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు

## మార్చి 31 వరకు ప్రతి రోజూ పన్ను వసూళ్లు

కర్నూలు ప్రతినిధి మార్చి 04 : కర్నూలు నగర ప్రజలు చెల్లించే పన్నులతోనే ప్రగతి సాధ్యమని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. మంగళవారం ఆయన నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూళ్ల కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెలవు దినమైన ఆదివారం, పండుగల దినాల్లో సైతం నగర ప్రజలు తమ ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుముల చెల్లించవచ్చని తెలిపారు.వచ్చే నెలతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, మార్చి 31 వరకు నగరపాలక కార్యాలయంతో పాటు నగరంలో వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లను సెలవు రోజుల్లో సైతం పన్నులు తెరిచే ఉంటాయని పేర్కొన్నారు. దండిగేరి, పెద్దపడఖాప 20,21వ సచివాలయం, కేఎంసి పాత కార్యాలయం, బి.క్యాంపు, అరోరా నగర్ 56,57వ సచివాలయం, గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహకల్ప 92,93వ సచివాలయం, కల్లూరు వార్డు కార్యాలయం 84,85వ సచివాలయం, లక్ష్మి నగర్, జెఎన్ఆర్ నగర్ 61,62వ సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పన్నులు చెల్లించవచ్చని, యూపీఐ ప్లాట్‌ఫాంల ద్వారా సైతం పన్నులు చెల్లించవచ్చని సూచించారు. ఆన్‌లైన్ సేవా కేంద్రాల ద్వారా సౌకర్యవంతంగా పన్నులు చెల్లించవచ్చని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రాయలసీమ ఎక్స్ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహణ



నంద్యాల, మార్చి 04 : రాయలసీమ ఎక్స్ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్ట్ హెడ్ మదన్ మోహన్ గారి నాయకత్వంలో జరిగిన ఈ వేడుకలు సంస్థ ప్రాంగణంలో ఆనందోత్సాహాల మధ్య సాగాయి. రంగుల పండుగ సందర్భంగా సిబ్బంది, వాహనదారులు, ట్రక్ డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొని హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ హెడ్ మదన్ మోహన్ మాట్లాడుతూ హోలీ పండుగ సంతోషం, ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఉద్యోగులు, వాహనదారులు, ట్రక్ డ్రైవర్లతో కలిసి పండుగను జరుపుకోవడం సంస్థకు ఆనందదాయకమని



పేర్కొన్నారు. సంస్థ ఎప్పటికప్పుడు సామాజిక బాధ్యతను గుర్తుంచుకుని ఇటువంటి కార్యక్రమాలనునిర్వహిస్తుందని వెల్లడించారు. వేడుకల భాగంగా టోల్ ప్లాజా ద్వారా ప్రయాణిస్తున్న వాహనదారులు మరియు ట్రక్ డ్రైవర్లకు స్వీట్లు పంపిణీ చేసి హోలీ శుభాకాంక్షలుతెలిపారు. రంగులు చల్లుకుంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పండుగ వాతావరణంలో సంగీతం, హర్షధ్వానాలతో ప్రాంగణం మార్మోగింది. టోల్ ప్లాజా సిబ్బంది సైతం ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సిబ్బంది పరస్పరం రంగులు పూసుకుంటూ ఐక్యతను చాటారు. పండుగను సురక్షితంగా, సంతోషకరంగా నిర్వహించేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సాంస్కృతిక మరియు సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉద్యోగుల మధ్య ఐక్యత, సహకారం పెంపొందించేందుకు కృషి చేస్తామని ప్రాజెక్ట్ హెడ్ వెల్లడించారు.

# 99 డేస్ ప్రోగ్రాం పై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, (జర్నలిస్ట్ ఫైల్) : 99 డేస్ ప్రోగ్రాం పై జిల్లాలో తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం సదస్సులో అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి అని తెలిపారు. గ్రామ సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలి అని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత



విద్యుత్ లబ్ధి దారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని చెప్పారు. విద్యా వ్యవస్థలో ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి అని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేసేందుకు సమీపంలోని మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేయాలని కోరారు. తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిచేలా చర్యలు తీసుకోవాలి అని చెప్పారు.మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లుల చెల్లింపులు కచ్చితంగా అందేలా చర్యలు చేపట్టాలి అని తెలిపారు. 99 డేస్ ప్రోగ్రాం లో గ్రామ స్థాయి నుంచి జిల్లా వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి అని తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక





ఉంటుందని తెలిపారు. అయిదు దశల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. ప్రణాళిక శాఖ ఈ కార్యక్రమానికి నోడల్ శాఖ గా వ్యవహరిస్తుంది అని తెలిపారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమం ఉంటుంది అని తెలిపారు. మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమం ను విజయవంతంగా నిర్వహించాలని నిర్ణయించారు. మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమం ఉంటుంది అని తెలిపారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక ఉంటుంది అని తెలిపారు. శాఖల వారీగా 10 వివిధ థీమ్ లతో 99 రోజుల కార్యక్రమాన్ని వివరించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత. ప్రభుత్వ ఆఫీసుల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్, అలైవ్. సంక్షేమం, పిల్లల భద్రత, డ్రగ్స్ కు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది అని తెలిపారు. రైతు సంక్షేమం, వ్యవసాయం,విద్య, యువత, క్రీడలు, మహిళలు,పర్యావరణం. మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. 99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా పనులు పూర్తి చేయాలి అని తెలిపారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

# పోలీసుల సంక్షేమమే ముఖ్యం

కర్నూలు ప్రతినిధి మార్చి 04 : మార్చి 8న జరగబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.పోలీసుల సంక్షేమమే ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు మెడికవర్ హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.కర్నూలు



ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో ముఖ్యంగా మహిళా పోలీసు సిబ్బంది ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు.వారికి వైద్యులు తగిన సూచనలు, సలహాలు



అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. మహిళా సాధికారతలో ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని, మహిళలు శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా ఉండాలన్నారు.జిల్లా పోలీసు శాఖ పోలీసుల సంక్షేమం కోసం ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందన్నారు.185 మంది కి రక్తపోటు, షుగర్, ఈసిజి, టుడిఈకో, పిఎఫ్ టి , బి ఎమ్ డి వంటి పరీక్షలు చేసి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం వైద్యుల బృందాన్ని కర్నూలు ఎస్పీ అభినందించి, శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్రబాబు, హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్లు మంజునాథ్, రఘునందిని, సువర్ణ, సింధూర, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసూధన్ రావు, మహిళా పీఎస్ సీఐ రామయ్యనాయుడు, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, ఆర్ఐలు జావేద్, నారాయణ, ఆర్ఎస్ఐలు, మహిళా పోలీసులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సంఘటన్ సృజన్ అభియాన్" శిక్షణ శిబిరంలో అగ్రనేతలతో భేటీ

## - ప్రేరణాత్మక అనుభవం

## కుటుంబ సభ్యులతో కలిసిన కాంగ్రెస్ అగ్రనేతలు

## కర్నూలు జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ




కర్నూలు ప్రతినిధి మార్చి 04 : సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా అనంతగిరి హిల్స్ లో ఫిబ్రవరి 21 నుండి మార్చి 2, 2026 వరకు నిర్వహించిన తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల రాజకీయ శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది. శిబిరం చివరి రోజున రాహుల్ గాంధీ మరియు ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు అని అన్నారు.ముందుగా డీసీసీ అధ్యక్షుల కుటుంబ సభ్యులతో కలిసి ఫోటో దిగిన అనంతరం, శిక్షణ శిబిరంలో పాల్గొని గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే విధానాలపై సమగ్ర దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా బూత్ స్థాయి నిర్మాణం, కార్యాచరణలో క్రమశిక్షణ, ప్రజల సమస్యలపై సత్వర స్పందన వంటి అంశాలపై రాహుల్ గాంధీ స్పష్టమైన మార్గదర్శకత్వం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీలను పార్లమెంట్‌లో బలంగా ప్రస్తావించాలని రాష్ట్రం నుండి నాయకులకు అవకాశం ఇవ్వాలి అని విభజన హామీలు మరియు మేనిఫెస్టో లో ఉంచిన హామీల మీద పార్లమెంట్ లో చర్చ అవసరం అని రాహుల్ గాంధీ తో డిసిసి అధ్యక్షుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున మాట్లాడే అవకాశం కలిగింది అని క్రాంతి నాయుడు అన్నారు.ఈ సందర్భాన్ని వ్యక్తిగతంగా నాకు ఎంతో ప్రేరణాత్మకంగా అనిపించింది.రాహుల్ గాంధీ తో గడిపిన క్షణాలు నాయకత్వంలో ఉన్న నిజాయితీ, వినయం, ప్రజల పట్ల ఉన్న కట్టుబాటు మరియు సేవా భావాన్ని స్పష్టంగా తెలియజేశాయి. ఆయన మాటలో,చూపులో ప్రతిబింబించే నిస్వార్థ భావం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఆదర్శప్రాయమైంది అని అన్నారు.పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి నుంచి ప్రజా ఉద్యమాలను శక్తివంతం చేయడం, రాష్ట్ర హక్కుల సాధనలో సమిష్టి కృషి చేయడం మా ముఖ్య లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలియజేశారు.

# పలమనేరు టిటిడి గోశాలపై ప్రత్యేక దృష్టి టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్



పలమనేరు/తిరుమల మార్చి 04: టిటిడి ఆధ్వర్యంలో పలమనేరులో నిర్వహిస్తున్న గోశాలలో పశువుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్ తెలిపారు. మంగళవారం ఆయన పలమనేరు గోశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, గోశాలలోని పశువులకు సమయానికి మేత, త్రాగునీరు, అవసరమైన వైద్య సేవలు అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. సుమారు 450 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ గోశాలలో ప్రస్తుతం 542 పశువులు ఉన్నట్లు తెలిపారు. పశువులను మేత కోసం రోజుకు ఉదయం, మధ్యాహ్నం రెండుసార్లు వదలకుండా, ఉదయం ఒకేసారి మేతకు వదిలి సాయంత్రం షెడ్లకు తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే 13 ఎకరాల్లో పచ్చిమేత అందుబాటులో ఉందని, గోశాలకు అనువైన భూమిని గుర్తించి మరింత విస్తీర్ణంలో పచ్చి గడ్డి సాగు చేయాలని సూచించారు. ప్రతి షెడ్లో పశువులకు అందిస్తున్న దాణా, షెడ్ల నిర్వహణ, త్రాగునీటి సరఫరా, పరిశుభ్రత, వ్యాధుల నివారణకు అందిస్తున్న మందుల వివరాలను రోజువారీగా నమోదు చేసి బోర్డులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్న పిల్లల సంరక్షణకు ఎంత ప్రాధాన్యం ఇస్తామో, పశువుల సంరక్షణకూ అంతే స్థాయిలో బాధ్యత వహించాలని సూచించారు. పశువులకు తగిన నీడ కల్పించేందుకు విస్తృతంగా చెట్ల మొక్కలు నాటాలని కోరారు. బెంగుళూరులోని శ్రీ శ్రీ గోశాలను సందర్శించి, అక్కడ అమలు చేస్తున్న మెరుగైన పద్ధతులను అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. అంతకుముందు పలమనేరులోని గోశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి గోశాల డైరెక్టర్ డా. ఏవీఎన్ఓ శివకుమార్, పలమనేరు ప్రత్యేక అధికారి డా. చైతన్య, వెటర్నరీ మేనేజర్లు డా. అనిల్ కుమార్, శివమనోహర్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## 22ఎ నమోదైన భూముల తొలగింపు



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** జిల్లాలలో 22ఎ నమోదైన భూముల తొలగింపు అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయి ప్రసాద్ కలెక్టర్లకు సూచించారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి రెవెన్యూ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ లో రెవెన్యూ కు సంబంధించిన అర్జీలు సత్వరమే పరిష్కరించేలా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు క్షేత్రస్థాయి అధికారులతో నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు అందించాలన్నారు. సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి జిల్లాల వారీగా పీజీఆర్ఎస్ అర్జీలు, 22ఎ దరఖాస్తులు పరిష్కారం, మ్యూటేషన్లు, నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ, రీ సర్వే , డిజిటలైజేషన్ ఆఫ్ రెవెన్యూ రికార్డ్స్ ఇన్వేంటరీ అప్డేషన్ తదితర అంశాలపై సమీక్షించి సూచనలు అందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో రీ సర్వే ప్రక్రియ వేగవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి పాల్గొన్నారు.

## ఐదు చౌక ధరల దుకాణాలపై కేసులు నమోదు

- గుంటూరు జాయింట్ కలెక్టర్ వెల్లడి



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** ఐదు చౌక ధరల దుకాణాలపై కేసులు నమోదు చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో రేషన్ పంపిణీ వ్యవస్థను మెరుగుపరిచే క్రమంలో మార్చి నెల పంపిణీ సమయంలో పౌరసరఫరాల ఉప తహశీల్దారులతో కలిసి జిల్లా పౌరసరఫరాల అధికారి రేషన్ షాపులు విస్తృతంగా తనిఖీ చేశారని వివరించారు. జిల్లాలో ఇప్పటికి 244 రేషన్ షాపులఎలను తనిఖీ చేయడం జరిగిందని, తనిఖీలల్లో భాగంగా సరుకులో వ్యత్యాశమును గుర్తించి పెదకాకాని మండలంలో 3 షాపులపై, ఫిరంగిపురం మండలంలో ఒక రేషన్ షాపుపై, గుంటూరు నగరంలో నల్లచెరువులోని ఒక రేషన్ షాపుపై కేసులు నమోదు చేయడం జరిగిందని చెప్పారు. కార్డుదారుల వద్ద నుండి అక్రమంగా పి. డి. ఎస్ బియ్యం కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు రాత్రి సమయాలలో అక్రమ రవాణా చేస్తున్న 4 వాహనాలను నిలువరించి, వారిపై 6 – ఏ కేసు, క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని వివరించారు. రేషన్ బియ్యం ఐరన్, ఫోలిక్ యాసిడ్ వంటి పోషకాలతో కూడిన బలవర్ధక బియ్యం అని కార్డుదారులకు విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తూ వాటిని ఎవరికీ అమ్ముకోవద్దనీ, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వివరించడం జరిగిందని చెప్పారు. రేషన్ డీలర్లు కార్డుదారులకు బియ్యానికి బదులు నగదు ఇవ్వజుపితే, వారిపై కూడా చర్య తీసుకోవడంతోపాటూ, అవసరమైతే వారి డీలర్ షిప్ ను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలో పలు వాణిజ్య వ్యాపార సంస్థలు తమ వ్యాపార అవసరాలకు గృహ వినియోగ ఎల్. పి. జి సిలిండర్లను వాడుచున్నట్లు గుర్తించి గత 4 నెలల నుండి ఇప్పటి వరకు 21 వ్యాపార సంస్థలపై కేసులు నమోదు చేసి 112 సిలిండర్లను స్వాధీన పరచుకోవడం జరిగిందని తెలిపారు. గృహావసర సిలిండర్లను కుటుంబ వినియోగాలకు మినహా వ్యాపార సముదాయంలో వాడుట నేరమని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.

## వైభవంగా శబరిగిరీశుని శోభాయాత్ర



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** శబరి గిరీశుని జన్మదినోత్సవ సందర్భంగా ప్రధాన అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజల అనతరం పెద్దరథంపై శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. బాలాజీ రావు పేట శివారు అయ్యప్పపురంలో వేంచేసియున్న, ప్రధాన అయ్యప్ప దేవాలయంలో, హరిహర సుత అయ్యప్ప స్వామి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం విశేష పూజలు నిర్వహించారు. సర్వదేవతల సమాహారమైన, ప్రధాన అయ్యప్ప దేవాలయం వార్షికోత్సవ దుర్గమ్మ తిరునాళ్ళు, అయ్యప్ప స్వామి జన్మ దినోత్సవ వేడుకలు సందర్భంగా పెద్ద రథంపై నగరోత్సవ శోభాయాత్ర కన్నుల పండుగగా కొనసాగింది. కోలాట భజనలు, గ్రామీణ ప్రాంత చెక్కభజనలు, కాళికా వేషధారణలు డిజె సౌడ్స్ తొ, కొనసాగిన శోభాయాత్రలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపక ప్రధాన అర్చకులు దుర్గ హరిబాబు శాస్త్రి చాలా ఆవశ్యకతను వివరించారు.

## ఫేక్ జగన్.. ఫేక్ ప్రచారాలు : గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

- సీఎంపై అసభ్యకర పోస్టులను సహించం
- డీప్ ఫేక్, మార్ఫింగ్ లతో పబ్బం గడుపుతున్న వైసీపీ
- ప్రజలు ఛీకొట్టినా బుద్ధిరాని వైసీపీ నాయకులు
- ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం లేదా ?
- రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ సమస్యలపై మాట్లాడేందుకు వైసీపీ నాయకులకు సమయం దొరకడం లేదని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ ఎద్దేవా చేశారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అసభ్యకర పోస్టులు పెడుతూ ప్రజల్లో మరింత చులకగా మారుతున్నారని చెప్పారు. ఇలాంటి చీప్ ట్రిక్స్ పాటిస్తే ప్రజలు రాబోయే ఎన్నికల్లో సున్నాకే పరిమితం చేస్తారని, రాష్ట్రం నుంచి వైసీపీని తరిమేస్తారని స్పష్టం చేశారు. మార్ఫింగ్ ఫొటోలు, డీప్ ఫేక్ వీడియోలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే ఎవరూ సహించబోరని హెచ్చరించారు. పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూల తయారీలో కల్తీ నిజమని తేలడంతో వైసీపీ నాయకులే రాష్ట్రంలో అల్లర్లు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. టీటీడీ లడ్డూల్లో రసాయనాలు కలిశాయనే విషయం తేటతెల్లమవ్వడంతో వైసీపీ సైకోసైన్యం అవాకులచవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతంగా సాగుతోందని, దీనిని చూసి ఓర్వలేకనే డైవర్షన్ పాలిటిక్స్ కు నాంది పలికారని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి పరిశ్రమలు పారిపోతే.. కేవలం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే లక్షల కోట్ల పెట్టుబడులు సాధించారని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు బంగారు బాటలు వేశారని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. రాష్ట్రానికి గూగుల్ వంటి పెద్ద సంస్థలను తీసుకొచ్చారని, విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు స్కిల్ డెవలప్ మెంట్ లో శిక్షణ ఇస్తున్నారని వివరించారు. అమరావతి, పోలవరాన్ని రెండు కళ్లుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు.

## మాతృ మరణాలు నివారించేందుకు బాధ్యతగా పనిచేయాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** జిల్లాలో మాతృ మరణాలు నివారించేందుకు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే వైద్య సిబ్బంది, వైద్యాధికారులు గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధ్యక్షతన జిల్లాస్థాయి మాతృ మరణాల సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. నవంబర్ మరియు డిసెంబర్ నెలలో జరిగిన నాలుగు మాతృ మరణాలపై చికిత్స అందించిన వైద్యులు, ఆడిట్ చేసిన కమిటీ సభ్యులు, మృతుల బంధువుల నుంచి జిల్లా కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. ఈ నాలుగు కేసులు లలో రెండు నివారించగలిగినవి గా, రెండు నివారించ లేనివిగా నిపుణులు పేర్కొనడం జరిగిందని, నివారించగలిగిన వాటిలో ఏ స్థాయిలో తప్పు జరిగిందో, వాటిని సరిచేసుకొని భవిష్యత్తులో తిరిగి పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గర్భవతికి తప్పనిసరిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే అన్ని రకాల పరీక్షలు మొదటి త్రైమాసికం నుంచే చెయ్యాలని, రిస్క్ ఉన్నవారికి అవసరం అయితే హయ్యర్ సెంటర్లకి రెఫర్ చేసి సుఖ ప్రసవం అయ్యే విధంగా చూడాలి అన్నారు. సర్జరీ చేసే ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ లలో ఐసీయూ మరియు వెంటిలేటర్ సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ ని ఆదేశించారు. గర్భవతులు అనారోగ్య సమస్యలు ఉత్పన్నమయితే వెంటనే ఆసుపత్రికి వచ్చి వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులు వాడే విధంగా ఎఎన్ఎం, ఆషాలు , వైద్యాధికారులు అవగాహన కల్పించాలన్నారు.

**ఎఫ్ సీ ఎం ఇంజెక్షన్ విడుదల**

అధిక రక్త హీనతతో భాదపడే గర్భవతులకు, బాలింతలకు రక్తం వృద్ధి ఆగుటకు ఇచ్చే ఇంజక్షన్ ఫర్రిక్ కర్భాక్సీ మాల్టోసు ( ఎఫ్ సీ ఎం) ను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా లాంఛనంగా విడుదల చేశారు, జిల్లాలో అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ లో రూ. 2 వేలు విలువ కలిగిన ఎఫ్ సీ ఎం ఇంజెక్షన్ ను అవసరమైన గర్భిణీలకు, బాలింతలకు ఉచితంగా ఇస్తారని, ప్రజలు ఈ అ వ క ా శ ా న్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రజల హెల్త్ రికార్డు డిజిటలైజేషన్ కు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ లో భాగంగా ఆయుష్ మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ను క్రియేట్ చేసే ఎబిహెచ్ఎ కార్యక్రమం ప్రచార పోస్టర్లు , కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. విజయలక్ష్మి, డి సి హెచ్ ఎస్, డాక్టర్ రంగారావు, ఐసిడిఎస్ పి.డి ప్రసూన, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రోహిణి రత్నశ్రీ, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ దాసరి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు డా. అరుణ, డాక్టర్ రాధికారాయుడు, , డాక్టర్ ఉషారాణి, డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ ప్రియాంక , డాక్టర్ భార్గవ్, శ్రీధర్ రెడ్డి , పట్టణ ఆరోగ్య కేంద్రం మరియు రూరల్ పీ. హెచ్.సీ వైద్యాధికారులు, సిబ్బంది, ఐసిడిఎస్, సి.డి.పి.ఓ, సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలో విజయవాడకి మాస్ లీవు మంజూరు కోరుతూ ఎంఈఓకి వినతి



**మైదుకూరు (జర్నలిస్ట్ ఫైల్ ):** మైదుకూరు మండలంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ మార్చి 6 తేదీన నిర్వహించనున్న చలో విజయవాడ కార్యక్రమంకు మాస్ లీవ్ మంజూరు చేయవలసిందిగా మండల విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది... ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ ఉద్యోగులు క్లస్టర్ మొబైల్ టీచర్స్ ,కంప్యూటర్ ఆపరేటర్, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ మరియు ఐ ఆర్ టి టీచర్స్ మొదలు వారు పాల్గొనడం జరిగినది

**సమగ్ర శిక్ష ఉద్యోగుల ఎజెండా**

వేతనాల పెంపు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే .ఎన్నికల హామీ ప్రకారం తక్షణమే ఎంటీఎస్ అమలు చేయాలి.

ఉద్యోగ భద్రత ఆరోగ్య భద్రత కల్పించడం ప్రభుత్వానికి కనీస ధర్మం. సుప్రీంకోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకొని రెగ్యులర్ చేయాలి Dsc ప్రభుత్వ నియమాకాలలో వెయిటేజ్ ఇవ్వాలి

## జెట్టి రేణుకపై ఫేక్ పోస్ట్ పెట్టిన బాపట్ల వైసిపి సోషల్ మీడియా షేక్ సయ్యద్ అరెస్ట్

- 14రోజుల రిమాండ్
- రూరల్ సి ఐ నాయబ్ రసూల్



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** టిడిపి సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న జెట్టి రేణుకను అప్రతిష్ట పాలు చేయాలన్న ఉద్దేశ్యంతో, టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు కు, లింక్ చేస్తు జెట్టి రేణుక ఎకౌంట్ లో, ఆమె కారు ప్రక్కన ఉన్న ఫోటోని అప్ లోడ్ చేసింది బాపట్ల వైసిని సోషల్ మీడియాకు చెందిన షేక్ సయ్యద్ గా పోలీస్ విచారణలో తేలడంతో సయ్యద్ ను అదుపులోకి తీసుకున్నట్లు రూరల్

సి ఐ నాయబ్ రసూల్ పేర్కొన్నారు. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలొ సి ఐ, షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతు అంగలకుదురు గ్రామానికి చెందిన ఐటిడిపి మహిళా కార్యకర్త జెట్టి రేణుక మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు, నమోదు చేసిన కేసు దర్యాప్తులో, నిందితుడు, బాపట్ల జిల్లా, బాపట్ల పట్టణంలోని, ఇస్లామ్ పేటకు చెందిన షేక్ సయ్యద్ వైసిపి వీరాభిమాని, వైసిపి సోషల్ మీడయా ద్వారా పోస్ట్ పెట్టింది షేక్ సయ్యద్ గా గుర్తించామన్నారు. 2022 సెప్టెంబర్ లొ, తన సెల్ నెంబర్ తొ, గచ్చిబౌలి దివాకర్ పేరుతో ఫేక్ ఎకౌంట్ ఓపెన్ చేసి, అప్పటి ప్రతిపక్ష మైన, తెలుగుదేశం ముఖ్య నాయకులపై కూడా గతంలొ ఫేక్ ఫేస్ బుక్ ఎకౌంట్ తో పోస్ట్ లు పెట్టాడని, రాష్ట్రంలో 8పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడంతొ, ఫేక్ ఎకౌంట్ క్లోజ్ చేసాడని అన్నారు. అనంతరం తన పేరుతో ఎకౌంట్ ఓపెన్ చేసి, జగనన్న సైన్యం బాపట్ల నియోజక వర్గం అనే గ్రూప్ ను వాట్సప్ వార్తలను పంపుతుంటాడని, తెలుగు దేశం నాయకులను అప్రతిష్ట పాలు చేయాలనే కోణంలొ, ఫేక్ ఫోస్ట్ లు పెట్టే విధానంలోనె, టిటిడి చైర్మన్ బిఆర్. నాయుడు ఉదంతానికి, తెలుగుదేశం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉన్న, జెట్టి రేణుక ఫోటోను, ఆమె ఎకౌంట్ నుండి దొంగిలించి, మార్ఫింగ్ చేసి, అసభ్య భావజాలంతొ పోస్ట్ పెట్టినట్లు తమ విచారణలో తేలిందని అన్నారు. నిందితుడికి కోర్టుకు హాజరు పర్చగా, న్యాయమూర్తి 14రోజులు రిమాండ్ విధించినట్లు సి ఐ నాయబ్ రసూల్ వివరించారు. మహిళల పట్ల, అసభ్యకరంగా సోషల్ మీడియాల్లొ పోస్ట్ లు పెట్టే వారిని ఉపేక్షించబోమన్నారు. రౌడీషీట్ ఓపెన్ చేసి, చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటా మన్నారు. మీడియా సమావేశంలొ రూరల్ ఎస్ఐ ఆనంద్, సిబ్బంది ఉన్నారు.

## నాగార్జునవర్సిటీలో నేడు విద్య-పరిశ్రమల సదస్సు ప్రారంభం

- ఈనెల 5 నుంచి 7వరకు సమ్మేళనం
- 50 స్టాల్స్ ఏర్పాటు
- సదస్సు కు పరిశ్రమల నుంచి అనూహ్య స్పందన
- విలేకరుల సమావేశంలో రెక్టార్ వెల్లడి



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు విద్య, పరిశ్రమల సదస్సు ను ఈనెల 5నుంచి 7 వరకు నిర్వహిస్తున్నట్లు ఏఎన్యూ రెక్టార్, ఆచార్య ఆర్. శివరాంప్రసాద్ వెల్లడించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కమిటీ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆచార్య శివరాంప్రసాద్ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా సిలబస్ ను రూపొందించడం, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సదుపాయం కల్పించడంతో పాటు నాలెడ్జి పెంపొందించడం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఈ సమ్మేళనం ఎంతో దోహదపడు తుందన్నారు. అతి తక్కువ వ్యవధిలో ఏర్పాటు చేస్తున్న ఈ సదస్సు లో పాల్గొనేందుకు 100కు పైగా పరిశ్రమలు ముందుకు వచ్చాయని, కానీ సమయాభావం వలన కేవలం 50 స్టాల్స్ ను మాత్రమే ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ను విద్యార్థులకు మరింత దగ్గర చేయడం ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉందన్నారు. ఈ సదస్సు కు జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలతో పాటు మరి కొంతమంది పారిశ్రామికవేత్తలు వారి అనుభవాలను పంచటానికి సదస్సు లో చర్చలు కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. విశ్వవిద్యాలయం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా తొలిసారిగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రతి సంవత్సరం సమర్థవంతంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. క్వాంటం టెక్నాలజీ పరంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం ద్వారా అందించే ప్రయత్నంలో భాగమే ఈ సమ్మేళనం అన్నారు. ముమ్ముందు మరింత మెరుగ్గా సదస్సులను నిర్వహించి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని ఈ సమ్మేళనాలకు హబ్బుగా మార్చాలని లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయంలోని డైక్ మన్ ఆడిటోరియంలో గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమ్మేళనంకు ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని ఆచార్య శివరాం ప్రసాద్ పేర్కొన్నారు. సమ్మేళనం కన్వీనర్ ఆచార్య పి. పద్మావతి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో గ్రామీణ ప్రాంతం విద్యార్థులు అధికంగా చదువుతున్నందున వారిలో నైపుణ్యాలు తక్కువగా ఉన్నాయని, సమ్మేళనం ద్వారా పరిశ్రమలు విశ్వవిద్యాలయానికి రావటం వలన విద్యార్థులు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను తెలుసుకొని వాటి కనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకొని ఉపాధి అవకాశాలు పొందటానికి అవకాశం ఉంటుందన్నారు. నేడు పరిశ్రమల అవసరాలు నిరంతరం మారిపోతున్న తరుణంలో ఎప్పటికప్పుడు ఆ మార్పులకనుగుణంగా మన విద్యా విధానాన్ని మార్పు చేసుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. సమ్మేళనం సంచాలకులు ఆచార్య లింగరాజు మాట్లాడుతూ పరిశ్రమలతో విద్యార్థులను నిరంతరం పయనించడానికి దోహదపడుతుందన్నారు. సమ్మేళనం కోశాధికారి ఆచార్య త్రిమూర్తిరావు మాట్లాడుతూ సమ్మేళనం విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకరించా లన్నారు. విద్యార్థుల ఉన్నత స్థానానికి ఈ సమ్మేళనం ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. పరిశ్రమల ప్రతినిధి ఉమామహేశ్వర మాట్లాడుతూ సమ్మేళనంకు దేశీయ, విదేశీ కంపెనీలు విచ్చేస్తున్నాయన్నారు. ఫార్మ, బయోమెడికల్, ఐటీ, బ్యాంకింగ్, ఇంజనీరింగ్, ఆక్వాతో పాటు విద్యార్థులకు ఉపయోగపడే పలు పరిశ్రమలు విచ్చేస్తున్నాయని ఆయన చెప్పారు. దీనివలన విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించేందుకు ఆయా కంపెనీల అవకాశాలు సంపాదించుకునేందుకు విద్యార్థులకు దోహదపడు తాయని పేర్కొన్నారు. విలేకరుల సమావేశం లో ప్రెస్ కమిటీ కన్వీనర్ ఆచార్య జ్యోతిర్మయి, పాలక మండలి సభ్యులు, సమ్మేళనం కో –కన్వీనర్లు ఆచార్య కే సుమంత్ కుమార్, ఆచార్య ఎం. జగదీష్ నాయక్ లు పాల్గొన్నారు.

## గుంటూరు పశ్చిమలో టీడీపీ అనుబంధ సంఘాల నియామకాలు

- ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేయాలి: ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు, మార్చి 4: గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల నియామకాలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి బుధవారం ప్రకటించారు. పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడం, ప్రజలకు చేరువ కావడం లక్ష్యంగా ఈ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలిగా నంది సరస్వతి, ప్రధాన కార్యదర్శిగా గుమ్మడి పద్మావతి; క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడిగా జొన్నలగడ్డ ఉదయ్ భాను, ప్రధాన కార్యదర్శిగా పెరికల ఆరోగ్యరావు నియమితులయ్యారు. ఐటీడీపీ అధ్యక్షుడిగా పిన్నబోయిన శివ, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఇమ్రాన్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా దర్శనపు యాకోబు, ప్రధాన కార్యదర్శిగా బెజ్జం అనిల్; ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా శ్రావణ్ నాయక్ జటావత్, ప్రధాన కార్యదర్శిగా పేరం శ్రీను ఎంపికయ్యారు. టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడిగా దంతా ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా కేసాని స్మైలీ; టీఎన్‌టీయూసీ అధ్యక్షుడిగా షేక్ మీరావలి (బుడే), ప్రధాన కార్యదర్శిగా కోలా మల్లికార్జున నియమితులయ్యారు.

విభిన్న ప్రతిభావంతుల విభాగం అధ్యక్షుడిగా వెలుగు శివ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా బెజవాడ కొండయ్య; డాక్టర్ సెల్ అధ్యక్షురాలిగా డా. కల్పనా, ప్రధాన కార్యదర్శిగా డా. దేవరశెట్టి పద్మజ నియమితులయ్యారు. సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా బండారు ప్రసాద్‌ను ప్రకటించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ, నియమితులైన నాయకులు పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయాలని కోరారు. యువత, మహిళలు, కార్మికులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధే లక్ష్యమని పేర్కొంటూ, సమన్వయంతో పని చేసి గుంటూరు పశ్చిమలో పార్టీకి మరింత బలం చేకూర్చాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## నగరాన్ని 45 రోజుల్లో పాత్ హోల్ సిటీగా తీర్చిదిద్దడానికి కృషి



- నగర కమిషనర్ వెల్లడి

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు నగరాన్ని 45 రోజుల్లో పాత్ హోల్ ఫ్రీ సిటిగా తీర్చిదిద్దడానికి ఇంజినీరింగ్ అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు. బుధవారం కమిషనర్ చాంబర్ లో అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులతో ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వార్డ్ సచివాలయాల వారీగా పాత్ హోల్స్ మరమత్తుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సోమవారం కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన జిఎంసి సమీక్షా సమావేశంలో ప్రజా ప్రతినిధులు చర్చించిన అంశాలపై కార్యాచరణకు నివేదిక సిద్ధం చేయాలన్నారు. ప్రధానంగా ఏబీసి సెంటర్ ఏర్పాటు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. శంకర్ విలాస్ ఆర్ఓబీ నిర్మాణంకు సంబంధించి జిఎంసి నుండి ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ (జిటిఎస్) నిర్మాణ కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేసి, స్పందించకుంటే టెండర్ రద్దు చేసి, నూతన టెండర్ పిలవాలని ఎస్ఈని ఆదేశించారు. నగరంలో పబ్లిక్ టాయ్ లెట్స్ పరిశుభ్ర నిర్వహణపై ప్రజారోగ్య అధికారులు దృష్టి సారించాలని, సంబందిత ఇన్స్పెక్టర్లకు పర్యవేక్షణ విధులు కేటాయించాలన్నారు. అలాగే డ్రైన్లలో వ్యర్థాలను తొలగించడానికి గ్రిల్స్ ఏర్పాటుపై పాయింట్స్ ని గుర్తించాలని సిఎంఓహెచ్ ని ఆదేశించారు. పార్క్ ల అభివృద్ధిలో స్థానికులను భాగస్వాములులను చేయాలన్నారు.

జిఎంసి పరిధిలో చేపట్టే ప్రాజెక్ట్ ల పై అన్ని విభాగాలు సంయుక్తంగా సమగ్ర రిపోర్ట్ ఇవ్వాలన్నారు. ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్, వివిధ వేదికల ద్వారా ప్రజల నుండి అందే అర్జీల పరిష్కారంపై డిప్యూటీ కమిషనర్లు ఆడిట్ చేసి నివేదిక ఇవ్వాలని, అవసరమైతే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. పర్యటనలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు బి. శ్రీనివాసరావు, సిహెచ్. శ్రీనివాస్, జి. సాంబశివరావు, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఎలిషా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో వేలం పాట ద్వారా 50 లక్షల ఆదాయం

**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీమతి విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో బుధవారం బహిరంగ వేలం పాటలు వీరబ్రహ్మేంద్రస్వామి మఠం మఠాధిపతులు శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాముల వారి అనుమతితో వేలం పాటలు నిర్మించగా 50 లక్షలు ఆదాయం వచ్చినట్లు మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు.

వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో కొబ్బరి చిప్పలు వసూలు చేసుకోను హక్కునకు 22 లక్షల 60000, వేలు పోలేరమ్మ గుడి వద్ద కొబ్బరికాయలు అమ్ముటకు 5 లక్షల 90000 పోలేరమ్మ గుడి వద్ద కొబ్బరి చిప్పలు వసూలు చేసుకుని హక్కులకు 3 లక్షల 60000 వేలు , పార్కు వెలుపల వీర గురు సదనం పక్కన మరుగుదొడ్లు శుభ్రపరచుటకు హక్కునకు 2, లక్షల 70,000 వేలు, వీరబ్రహ్మేంద్రస్వామి గుడి వద్ద పాదరక్షలు భద్రపరచుటకు హక్కునకు 2 లక్షల 60 వేలు రూపాయలు, టీటీడీ సత్రం దగ్గరలో మరుగుదొడ్లు శుభ్రపరచి వసూలు చేసుకొనుక్కునకు 7 లక్షల 60000 వేలు డార్మెంటరీ హాల్ లాకర్ కు 4 లక్షలు మొత్తం 50 లక్షలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ వేలం పాటలు దేవదాయ ధర్మదాయ శాఖ రాజంపేట ఇన్స్పెక్టర్ సమక్షంలో నిర్వహించారు. గత సంవత్సరం 30 లక్షల ఆదాయం ఈ సంవత్సరం 50 లక్షలు వచ్చిందని తెలిపారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా? అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## ఎస్ఆర్ఎంలో ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం



**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్ ):** ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో బుధవారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం జరిగింది. యూనివర్సిటీలోని ఎన్విరాన్మెంటల్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వన్యప్రాణులు, ఔషధ మొక్కలు, పర్యావరణ పరిరక్షణపై వర్క్‌షాప్ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ లోని డబ్ల్యుడబ్ల్యుఎఫ్ ఇండియా స్టేట్ డైరెక్టర్ ఫరీదా టంపాల్ పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత, వన్యప్రాణుల సంరక్షణ గురించి వివరించారు. ప్రపంచ జనాభాలో 80 శాతం మంది ఔషధ మొక్కల ఆధారిత సాంప్రదాయ వైద్యంపై ఆధార పడ్తున్నారనీ, పర్యావరణ పరిరక్షణ కేవలం జీవశాస్త్ర సంబంధ విషయం కాదన్నారు. యూనివర్సిటీ డీన్ డాక్టర్ టామి మాట్లాడుతూ, అడవుల సంరక్షణతో పాటు, పర్యావరణ సమతుల్యత కోసం శ్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యూనివర్సిటీ ఎన్విరాన్మెంటల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ షాజి, ప్రొఫెసర్ శ్రీనాథ్ సుబ్రహ్మణ్యంలు వన్యప్రాణులు, మానవుల మధ్యగల అన్యోన్య సంబంధాన్ని, జీవవైవిధ్యాన్ని వివరించారు. పర్యావరణ పరిరక్షణే ప్రధాన లక్ష్యమున్న కోణంలో వర్క్‌షాప్ కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. అడవులు, వివిధ రకాల వన్యప్రాణులు, ఔషధ మొక్కలు, వాటి అవశ్యకతలను వివరించే చిత్రాలను ప్రదర్శనలో ఉంచారు.

## బీసీలను అభివృద్ధి చేసిందీ మేమే : మంత్రి సవిత



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** 'అయిదేళ్లలో వెనుకబడిన తరగతులకు జగన్ చేసింది శూన్యం, బీసీలకు పునాదులు మేమే... వారిని అభివృద్ధి చేసింది కూడా మేమే..'అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా బుధవారం శాసనమండలిలో ప్రశ్నోత్తర సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. 2014-19లో వడ్డెర్లకు, రజకులకు, మత్స్యకారులతో ఇతక బీసీ కులాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. కూటమి ప్రభుత్వంలోనూ బీసీలకు పెద్దపీట వేస్తున్నామని, వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. గతంలో ఆదరణ, ఆదరణ 2.0 పథకాలను ప్రారంభించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. త్వరలో ప్రారంభించబోయే ఆదరణ 3.0లో వడ్డెర్లకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. వడ్డెర్లకు మైనింగ్ లీజు కేటాయింపుల్లో 15 శాతం రిజర్వేషన్లు, సీనరేజీలో 50 శాతం మినహాయింపు ఇచ్చే ఆలోచన చేస్తున్నామని, వాటికి సంబంధించిన ఫైళ్లు ఆర్థిక శాఖ వద్ద ఉన్నాయని తెలిపారు. సముద్రంలో చేపల వేట నిషేధం కాలంలో మత్స్యకారులకు (పల్లెకారులు) ఇచ్చే ఆర్థిక సాయం రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇలా రాష్ట్రంలో ఉన్న 1.20 లక్షల మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. మత్స్య కారులు చేపల వేట సమయంలో ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.10 లక్షల వరకూ బీమా చెల్లిస్తున్నామన్నారు. మత్స్యకారుల మర పడవులకు వినియోగించే లీటర్ డీజిల్ పై రూ.9లు సబ్సిడీ ఇస్తున్నామన్నారు. మత్స్య కారుల పిల్లల కోసం ప్రత్యేక గురుకుల పాఠశాలలు నిర్వహిస్తున్నామన్నారు. మత్స్య కారుల పడవలు మరమ్మతులకు రూ.30కోట్లు వెచ్చిస్తున్నామన్నారు.

**ఆదరణ 3.0లో రజకులకు వాషింగ్ మెషిన్లు :** దేశంలో మొట్టమొదటిసారిగా 2014-19 మధ్య రజకల ఆర్థిక వృద్ధి కోసం ధోబి ఘాట్లు నిర్మించిన ఘనత సీఎం చంద్రబాబుదేని మంత్రి సవిత తెలిపారు. రాబోయే ఆదరణ 3.0 పథకంలోనూ రజకులకు వాషింగ్ మిషన్లు, ఆధునిక పరికరాలు అందజేయబోతున్నామన్నారు. వడ్డెర్లను, మత్స్యకారులను, రజకులను, వాల్మీకీలను ఎస్సీ, ఎస్టీ జాబితాలో చేర్చే అంశం పరిశీలిస్తున్నామని, ఆయా కమిటీల నివేదికలు రావాల్సి ఉందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ జాబితాలో కొత్త కులాలను చేర్చే అంశంపై తుది నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్ర ప్రభుత్వమేనని, ఈ విషయం సభ్యులకు కూడా తెలుసని మంత్రి సవిత తెలిపారు.

**బీసీలకు జగన్ చేసింది శూన్యం :** వైసీపీ ప్రభుత్వ హయాంలో అయిదేళ్ల పాటు బీసీలకు జగన్ చేసిందేమీ లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. 2014-19 మధ్య ఆయా కులాలను ఎస్సీ, ఎస్టీ జాబితాల్లో చేర్చడానికి అధ్యయన కమిటీలను అప్పట్లో తమ ప్రభుత్వమే నియమించిందన్నారు. తరవాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆయా కమిటీలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. వడ్డెర్లతో పాటు అన్ని బీసీ కులాలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దనున్నామన్నారు. బీసీలకు పునాదులు, వాళ్లకు అభివృద్ధి చేసిందీ తామేనని మంత్రి సవిత స్పష్టంచేశారు.

## మౌలిక సదుపాయాలకు వెన్నెముకగా లైన్ మెన్‌లు



**చల్లపల్లి , (జర్నలిస్ట్ ఫైల్ ):** దేశంలో విద్యుత్ ద్వారా అందే మౌలిక సదుపాయాలు అన్నిటికీ లైన్మెన్లు వెన్నెముకగా ఉంటున్నారని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. జాతీయ లైన్ మెన్ దినోత్సవం సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో లైన్ మెన్ లు మేడేపల్లి సుబ్బారావు, కొడాలి శామ్యూల్, పొందూరి పెద్దిరాజులు లను సత్కరించారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ లైన్ మాన్ లు అత్యంత సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో ఉద్యోగవిధులు నిర్వర్తిస్తూ అంకితభావంతో సేవలు అందిస్తున్నారని తెలిపారు. తుఫానులు ఇతర సంక్షోభ సమయాలలో విద్యుత్తును వెంటనే పునరుద్ధరించడానికి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ధైర్యంగా విధులు నిర్వహిస్తారని కొనియాడారు.

క్షేత్రం స్థాయిలో పనిచేసే లైన్ మెన్ లకు ప్రభుత్వం ప్రతినెలా ప్రత్యేకభత్యం చెల్లించాలని కోరారు. లైన్ మాన్ లను గౌరవించి వారి భద్రత, సౌకర్యాలు అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మద్దాల వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో ఆర్గనైజ్డ్ క్రైంకి తెగబడ్డ జగన్ అండ్ కో



- ఏ పి టి ఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ విమర్శ
- శ్రీవారిపై జగన్‌కు ఇంత కక్ష ఎందుకో చెప్పాలి
- కల్తీ నెయ్యి అంశాన్ని కప్పిపుచ్చుకునేందుకే హెరిటేజ్‌పై వైసీపీ ఆరోపణలు

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విశ్వాసాలపై వైసీపీ రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో తిరుమల కొండపై మాజీ సీఎం జగన్, టీటీడీ మాజీ చైర్మన్లు భూమన కరుణాకర్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి ఆర్గనైజ్డ్ క్రైమ్ కు తెగబడ్డారని నిప్పులు చేరిగారు. కల్తీ నెయ్యి అంశం నుంచి తప్పించుకునేందుకే వైసీపీ పాకులాడుతోందని, గతంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై సీఎం నారా చంద్రబాబునాయుడు ఎన్.డీ.డీ.బీ రిపోర్ట్‌లో ఉన్న అంశాలనే సభలో చదివారని స్పష్టం చేశారు. దీనిని వక్రీకరించి ఆరోపణలు చేయడం వైసీపీకి అలవాటైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఛీ కొడతారని అసలు అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే శాసనసభ సమావేశాల్లో హెరిటేజ్ అంశాన్ని తెరపైకి తెస్తున్నారని అన్నారు. బట్ట కాల్చి మీద వేయడం వైసీపీ నేతలకు కొత్త కాదు అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్‌కు వెంకటేశ్వరస్వామిపై నమ్మకం లేదని, కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, ఇంత కక్ష ఎందుకో వైసీపీ సభ్యులు చెప్పాలని ప్రశ్నించారు. నెయ్యి కొనుగోలు టెండర్ నిబంధనలను సవరించి నాడు వైసీపీ నాయకులు ఇష్టానుసారం వ్యవహరించారని విమర్శించారు. భయంకరమైన రసాయనాలు కలిసి ఉన్నవాటికి ఆవు నెయ్యి అని పేరు పెట్టారు. రోజుకు 4లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధనను సడలించారు. నెయ్యి ఉత్పత్తిలో అనుభవాన్ని మూడేళ్ల నుంచి ఏడాదికి కుదించేశారు. టర్నోవర్ ఏడాదికి రూ.250 కోట్లు అని ఉన్న నిబంధనను రూ.150 కోట్లకు పరిమితం చేశారు. సాంకేతిక అధ్యయనం, క్షేత్రస్థాయి పరిశీలిన లేకుండా టెండర్లు కట్టబెట్టారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలను నీరుగార్చేశారు. టెండర్ నిబంధనల సడలింపుపై తితిదే అప్పటి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సంతకం చేశారు.

నెయ్యి కల్తీ జరిగిందని ఎన్డీడీబీ నివేదిక ఇచ్చింది. 2020లో టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న నెయ్యి సరఫరాదారులను బెదిరించి, అంగీకరించని వారిని తనిఖీల పేరుతో లొంగదీసి రూ.4.69 కోట్లు లంచంగా తీసుకున్నట్లు విచారణలో రుజువైంది. మొత్తం 36 మంది నిందితుల్లో బోలెబాబా ఉద్యోగులు ఆశిష్ రోహిలా, మహేష్ కుమార్ రోహిలా, బత్తుల సురేంద్ర నాథ్ నేరాన్ని అంగీకరించారు. డెయిరీ నిపుణుడు విజయభాస్కర్ రెడ్డి తప్పుడు సలహాలు ఇచ్చి రూ.75 లక్షల ఆర్థిక లాభం పొందినట్లు ఆధారాలు ఉన్నాయని, ఇన్ని సాక్ష్యాలు కంటికి కనపడుతున్నా వైసీపీ నాయకులు ఇంకా ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమని మోహనకృష్ణ వ్యాఖ్యానించారు.

## మార్చి 9 నుండి ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ

- ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్ర అభ్యర్థులకు నాగార్జున విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఎంపిక



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మహిళ, పురుష అభ్యర్థులకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ మార్చి 9వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహణపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అభ్యర్థులకు మంచి అవకాశం అన్నారు. ఎంతో మంది ఉద్యోగాలకు వస్తున్నారని అటువంటి యువత ఉద్యోగం పొందుటకు అవకాశం లభించిందని చెప్పారు. ఓపెన్ రిక్రూట్మెంట్ లో అర్హతగల ఏ అభ్యర్థి అయినా పాల్గొన వచ్చన్నారు.

హైదరాబాద్ ఎయిర్ ఫోర్స్ రిక్రూటింగ్ అధికారి వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ మాట్లాడుతూ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు. మార్చి 9, 10 తేదీలలో బాలికలకు., మార్చి 12,13 తేదీలలో ఆంధ్ర ప్రదేశ్ పురుష అభ్యర్థులకు, మార్చి 15,16 తేదీలలో తెలంగాణ పురుష అభ్యర్థులకు ఓపెన్ ర్యాలీ జరుగుతుందన్నారు. గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఎంపిక కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. 2005 జూలై 2 నుండి 2009 జనవరి 2వ తేదీ మధ్య జన్మించిన అవివాహిత పురుష, మహిళా అభ్యర్థులు అర్హులన్నారు.

కనీస ఎత్తు 152 సెం.మీ. (స్త్రీ మరియు పురుషులు), ఇంటర్మీడియట్ (10+2) లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత లేదా 3 సంవత్సరాల డిప్లొమా ఇంజనీరింగ్ లేదా 2 సంవత్సరాల ఒకేషనల్ కోర్సు ఉత్తీర్ణత కలిగిన విద్యార్హత ఉండాలన్నారు. మొత్తం మార్కుల్లో 50 శాతం మరియు ఇంగ్లీషులో 50 శాతం మార్కులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.

అభ్యర్థులు ఎలాంటి ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, నేరుగా ర్యాలీ కీ హాజరు కావచ్చని తెలిపారు. ఒరిజినల్ లేదా డిజీలాకర్ ద్వారా ధృవపరిచిన విద్యార్హత సర్టిఫికేట్లు (టెన్త్, ఇంటర్ పాసైన సర్టిఫికేట్లు లేదా తత్సమాన విద్యార్హత సర్టిఫికేట్లు), నివాస ధృవీకరణ (డొమిసైల్ సర్టిఫికేట్),
ఎన్.సి.సి సర్టిఫికెట్ (ఒక వేళ ఉంటే),
ఆధార్ కార్డ్, ఈ-మెయిల్ ఐడి, మొబైల్ నంబర్, ఇటీవలి తీసుకున్న 10 కాపీలు పాస్ పోర్ట్ సైజు కలర్ ఫోటోలు, ప్రతి సర్టిఫికెట్ కు సంబంధించిన 6 జిరాక్స్ కాపీలు తీసుకురావాలని వివరించారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మహిళ అభ్యర్థులు మార్చి 9వ తేదీన, ఆంధ్రప్రదేశ్ పురుష అభ్యర్థులు మార్చి 12వ తేదీన, తెలంగాణ పురుష అభ్యర్థులు మార్చి 15వ తేదీ ఉదయం 6 గంటల నుండి 10 గంటలు వరకు నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో హాజరు కావాలని కోరారు. 1.6 కిలో మీటర్ల పరుగు పోటీ, భౌతిక, శారీరక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రాత పరీక్ష ఉంటుందని చెప్పారు. రాత పరీక్షకు ప్రశ్నపత్రం ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఉంటుందని, ఒక తప్పు జవాబుకు పావు మార్కు తీసివేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ హనుమంతు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్.గుణశీల, ఏ.డి.ఐ.ఓ మోహన, విశ్వవిద్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయంగా ఏపీ విద్యావ్యవస్థ : చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

- అసెంబ్లీ చర్చలో చీఫ్ విప్ జీవీ
- నాణ్యతాప్రమాణాల్లో 3వ స్థానంలో ఏపీ
- పేద విద్యార్థులకు వరం "తల్లికి వందనం"
- మెగా "పేరెంట్స్-టీచర్స్" సమావేశం అద్భుతం
- దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపడమే లక్ష్యం
- మంత్రి నారా లోకేష్ ఆలోచనల భేష్



**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్ ):** దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమలు చేస్తున్న విద్యావిధానం ఆదర్శంగా నిలుస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. శాసన సభ సమావేశాల్లో బుధవారం మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, కమ్యూనికేషన్లశాఖలపై జరిగిన చర్చలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల ద్వారా విద్యాప్రమాణాలు గణనీయంగా పెరిగాయని జీవీ వెల్లడించారు. విద్యారంగ నాణ్యతా ప్రమాణాల్లో వైసీపీ హయాంలో 19వ స్థానంలో ఉన్న రాష్ట్రంలో నేడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కృషితో 3వ స్థానంలో నిలిచామన్నారు. దేశంలో నెం. 1స్థానం సాధించటమే లక్ష్యంగా రాష్ట్రంలో విద్యాశాఖ ముందుకెళుతుందని జీవీ స్పష్టం చేశారు. రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

పేద, బడుగు, బలహీనవర్గాలకు విద్యనందించేందుకు ఈ పథకం ఎంతో దోహదపడుతుందని, డ్రాపౌట్స్ తగ్గించటంలో గొప్ప ప్రభావం చూపిందన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం అమ్మఒడి పేరుతో ఇంటికి ఒకరికి కూడా ఇవ్వలేకపోతే కూటమి ప్రభుత్వం ఇంటిలో ఎంత మంది ఉంటే అంత మంది పిల్లలకు ఒక్కొక్కరికి రూ. 15వేలు తల్లికి వందనం నగదు అందించి ఆకుటుంబాల్లో విద్యాజ్యోతులు వెలిగించేందుకు కారణమైందన్నారు. తల్లికి వందనం మొదటి విడతలో అందని వారికి గ్రామసచివాలయాల ద్వారా వారికి తిరిగి అందించి శభాష్ అనిపించుకున్నామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షాఫలితాలు గణనీయంగా పెరిగాయన్నారు. గతంలో 69.76 శాతంగా ఉన్న ఉత్తీర్ణతను ప్రభుత్వ కృషితో 81.14 శాతంకు పెరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం జీవో. 117 ద్వారా రాష్ట్రంలో 4,234 పాఠశాలలు మూసివేస్తే, సుమారు 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు దూరమయ్యారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జీవో. 117జీవోను రద్దు చేశామని, పాఠశాలలను పునరుద్ధరించటమేకాక, పాఠశాలలను కళాశాలలుగా అప్డేడ్చేశామని జీవీ వివరించారు. విదేశీ విద్య వైసీపీ హయాంలో నామమాత్రంగా కేవలం 113 మందికే అందించగా, కూటమి ప్రభుత్వం ఐదేళ్ళపాటు 4,923మందికి విదేశీవిద్య అవకాశం కల్పించిందని, ఇది బీసీ, ఎస్సీ, ఎస్టీలకు గొప్పవరమన్నారు. జూనియర్ లెక్చరర్లకు గతంలో1 గంటలకు రూ.150లుగా ఉన్న వేతనం రూ.375లకు పెంచి కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. గతంలోయూనివర్సిటీ వీసీల నియామకం గతంలో ఇష్టారాజ్యంగా ఉండగా, నేడు ఉత్తమ ప్రొఫెసర్లకు వీసీలుగా అవకాశాలు లభించాయన్నారు. గత ప్రభుత్వంలో పాఠశాలలు, కాలేజీలు అసాంఘిక కార్యక్రమాలు, డ్రగ్స్కు కేంద్రంగా మారితే కూటమి ప్రభుత్వం డ్రగ్స్ ఈగల్ టీం ద్వారా సమూల మార్పులు తెచ్చిందన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించి నాణ్యతా ప్రమాణాలు పెంపుకు దోహదం చేశారని, సుమారు 53.40 లక్షల మంది పేరెంట్స్ ఒకే రోజు సమావేశమవటం,విద్యార్థుల భవిష్యతు బాటలు వేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేషను చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అభినందించారు. ప్రతి శనివారం నో బ్యాగ్ ద్వారా పిల్లలకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తిని పెంపొందించేందకు, వ్యక్తిత్వ వికాశానికి దోహదం చేస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం రద్దు చేయగా,మధ్యాహ్నం భోజనం కావాలని వినుకొండ విద్యార్థులు మంత్రి లోకేషు వాట్సప్ చేయగానే వెంటనే స్పందించి మధ్యాహ్నాభోజనం పథకంను పునరుద్ధరించటం లోకేష్ పాలనకు అద్దం పడుతుందన్నారు జీవీ. టీచర్లకు ఓరియంటేషన్ కార్యక్రమం ద్వారా శిక్షణ ఇచ్చి ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ట్రైన్ ది ట్రైనర్ కార్యక్రమం నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు దోహదపడుతుందని, బ్రిడ్జికోర్సులు ఏర్పాటు ద్వారా ఎంతో వెసులుబాటు కలుగుతుందనిఅన్నారు జీవీ. విద్యారంగం సమూల మార్పుతో ఉన్నత విలువలతో ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా మంత్రి నారాలోకేష్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక పునరుజ్జీవనం - కూటమి ప్రభుత్వ కళావైభవం

ఏ జాతి చరిత్రకైనా, నాగరికతకైనా ఆయువుపట్టు ఆ జాతి సంస్కృతి, కళలు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురై చీకట్లో మగ్గిపోయిన తెలుగు లలిత కళలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలో మళ్లీ జీవం పోసింది. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల దిశానిర్దేశంలో పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో సాంస్కృతిక శాఖ చేపట్టిన చర్యలు కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా, కళాకారుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే దిశగా సాగుతుండటం అభినందనీయం. సృజనాత్మక, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి, నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్‌గా వంపూరు గంగులయ్య, సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లిఖార్జునరావు తదితరుల సహకారంతో నిద్రాణమైపోయిన సాంస్కృతిక రంగానికి మంత్రి కందుల దుర్గేష్ తనదైన శైలిలో పునరుజ్జీవం పోస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు. కళలకు, కళాకారులకు సముచిత గౌరవం దక్కేలా ఆయన తీసుకున్న వినూత్న చర్యలు సత్ఫలితాలిస్తూ కవులు, కళాకారుల ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తున్నాయి.

**పురస్కారాల పునరుద్ధరణ - కళాకారులకు సముచిత గౌరవం**

గత ప్రభుత్వం ఉగాది పురస్కారాలను కూడా విస్మరించిన తరుణంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం 2025 ఉగాది నాడే సుమారు 200 మందికి పైగా కళాకారులను సత్కరించడం ఒక గొప్ప మార్పు. 87 మందికి 'కళారత్న (హంస)', 116 మందికి 'ఉగాది పురస్కారాలు' అందించడం ద్వారా ప్రతిభకు పట్టం కట్టింది. 2026 ఉగాదికి కూడా ఎటువంటి సిఫార్సులు లేకుండా పారదర్శకంగా అవార్డులు ఇవ్వాలని నిర్ణయించడం వ్యవస్థలో జవాబుదారీతనాన్ని పెంచుతుంది.

**జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలుగు ఖ్యాతి**

విజయవాడలో నిర్వహించిన 'కృష్ణవేణి సంగీత నీరాజనం' ద్వారా మ్యూజిక్ టూరిజానికి నాంది పలకడం, తిరుపతిలో ఐజీఎన్‌సీఏ 10వ ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం రాష్ట్ర సాంస్కృతిక ముఖచిత్రంలో మైలురాళ్లు. అంతర్జాతీయంగా వియత్నాంలో బుద్ధుడి పవిత్ర అవశేషాల ప్రదర్శనలో ఏపీ భాగస్వామ్యం కావడం మన బౌద్ధ వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. మంత్రి కందుల దుర్గేష్ కు కేంద్ర ప్రభుత్వం నుండి పిలుపు రావడం, కేంద్ర మంత్రి రిజిజుతో కలిసి వియత్నాం పర్యటనలో బుద్ధుడి పవిత్ర అవశేషాలు ప్రదర్శించడం అరుదైన గౌరవంగా భావించవచ్చు.

**రికార్డుల అమరావతి - వారసత్వ పండుగలు**

రాజమహేంద్రవరంలో 550 మంది కళాకారులతో నిర్వహించిన 'అమరావతి చిత్రకళా వీధి' వరల్డ్ రికార్డు సాధించడం చిన్న విషయం కాదు. అలాగే, కోనసీమ విశిష్టతను చాటే 'ప్రభల తీర్థాన్ని' రాష్ట్ర పండుగగా ప్రకటించి ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించడం ద్వారా స్థానిక సంస్కృతికి పెద్దపీట వేశారు.

**సాహితీ వైతాళికుల స్మరణ**

కేవలం నాటక, సంగీత కళలే కాకుండా సాహితీ రంగానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. గుర్రం జాషువా, బోయి భీమన్న వంటి సామాజిక విప్లవ కవుల పేరిట పురస్కారాలు అందజేయడం, గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని భాషాభిమానులను సత్కరించడం తెలుగు భాషా పరిరక్షణపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలుపుతోంది. ప్రకృతి ఒడిలో సాగే సాహిత్య సమ్మేళనాలు సమాజానికి కొత్త దిశానిర్దేశం చేస్తాయని నిరూపిస్తూ ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, ఏపీ పర్యాటక శాఖ, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన "కృష్ణా తీరం కవితా హారం"లో పాల్గొని తనదైన శైలిలో చేసిన మంత్రి దుర్గేష్ చేసిన ప్రసంగం కవులకు, కళాకారులకు నూతనోత్తేజాన్ని ఇచ్చింది. 51 మంది కవులతో కృష్ణమ్మ అలల పైన కదులుతున్న పడవలో కవి సమ్మేళనం జరగడం ఒక కొత్త ఒరవడికి నాంది పలికింది. ఇదే తరహాలో పెన్నా, గోదావరి నదీ తీరాల్లో సాహిత్య కార్యక్రమాలు చేపడతామని, ముఖ్యంగా దేవీపట్నం నుండి పాపికొండలు వెళ్లే లాంచీలో త్వరలోనే కవి సమ్మేళనం నిర్వహిస్తాని చెప్పడం,కవులు, కళాకారుల ఆత్మగౌరవాన్ని కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన చెప్పడం గొప్ప విషయం.. స్థానిక పర్యాటకాన్ని, సంస్కృతిని, కళలు, సంప్రదాయాలను ఎప్పుడూ కాపాడుకోవాలన్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల సూచనలు ఆచరణలో పెడుతూ తూ.చ తప్పకుండా నెరవేరుస్తున్నారు మంత్రి దుర్గేష్.

ఇవన్నీ ఒకెత్తయితే స్వయంగా రంగస్థల కళాకారుడైన మంత్రి కందుల దుర్గేష్ ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సాంస్కృతిక శోభ కార్యక్రమంలో పాల్గొని వేదికపై ప్రదర్శించిన పల్నాటి బాలచంద్రుడి ఏకపాత్రాభినయం అద్భుతః అనిపించుకొంది. ప్రత్యేకించి ఆయన అద్భుతమైన ఆహార్యం, వేదికపై రొమ్ము గుద్దుకుంటూ చెప్పిన పల్నాటి డైలాగ్ డెలివరీని చూసి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు సహా యావత్ ప్రజాప్రతినిధుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తడం విశేషం.

**ఆరెంజ్ ఎకానమీ దిశగా..**

సాంస్కృతిక మరియు పర్యాటక రంగాలను సమన్వయం చేస్తూ 'ఆరెంజ్ ఎకానమీ'ని అభివృద్ధి చేయాలన్న కూటమి ప్రభుత్వ లక్ష్యం కళాకారులకు ఆర్థిక భరోసాను కల్పిస్తుంది. "ఆరెంజ్ రెవల్యూషన్" ద్వారా రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడంతో పాటు 2027 జూన్ లో క్రియేటివ్ ఎకానమీ పై ప్రత్యేక వర్క్‌షాప్ తో కొత్త చరిత్రకు నాందిపలకబోతోంద కూటమి ప్రభుత్వం. సాంస్కృతిక శాఖ 365 రోజులు క్రియాశీలంగా పని చేస్తూ, కళాకారుల సంక్షేమానికి కట్టుబడి ఉండంతో పాటు ప్రతి వారం దేవాలయాల్లో, హ్యాపీ సండే వంటి వేదికల్లో స్థానిక కళాకారులకు ప్రదర్శన ఇచ్చే అవకాశానికి బీజం వేస్తుండటం ఊరటనిచ్చే అంశం. కళలను కేవలం ప్రదర్శనలుగా కాకుండా, ఒక సుస్థిర ఆర్థిక వనరుగా మార్చాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం సత్ఫలితాలివ్వాలనుంది. అదే విధంగా కూచిపూడి నృత్యాన్ని అట్టడుగు వర్గాలకు చేరవేయడమే లక్ష్యంగా గతంలో అమలు చేసిన 190 మంది కూచిపూడి నృత్య ఉపాధ్యాయుల పథకాన్ని పునరుద్ధరించే దిశగా అడుగులు పడటం శుభపరిణామం. కళాకారులందరికీ ఐడి కార్డ్స్ తో పాటు ప్రతి జిల్లాకు ఒక మ్యూజిక్ కాలేజీ ఉండేలా చర్యలు చేపట్టడం, తెలుగు వారి సొంతమైన పద్యనాటకానికి ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా ఒక కోర్సును రూపొందించే దిశగా మంత్రి కందుల దుర్గేష్ చేస్తున్న ప్రయత్నం అభినందనీయం. గిరిజన ప్రాంతాల్లో వారి సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రత్యేకంగా 'గిరిజన ఉత్సవ్' నిర్వహించేందుకు స సంకల్పించడం గొప్ప పరిణామం. రాబోయే గోదావరి, కృష్ణా పుష్కరాల్లో సాంస్కృతిక శాఖ క్రియాశీలక పాత్రపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు సాంస్కృతిక పునరుజ్జీవనానికి బాటలు వేయనున్నాయి. గత ప్రభుత్వంలో అంతరించిపోయిన కళలు, సాంస్కృతిక రంగాలకు పునర్ వైభవం కల్పించి, కళాకారులను గౌరవంగా సత్కరించి రాష్ట్ర సాంస్కృతిక రంగానికి పునర్జీవం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుండం గర్వించదగ్గ అంశం.

అదే విధంగా ఆగిపోయిన నంది అవార్డులు, నంది నాటకోత్సవాలను పునరుద్ధరించడం ద్వారా తెలుగు సినిమా, నాటక రంగాలకు పూర్వ వైభవం రావడం ఖాయం. అక్షరం, ఆహార్యం, ఆలాపన కలగలిసిన ఈ సాంస్కృతిక రథం ఇలాగే ముందుకు సాగాలని ఆశిద్దాం.



**పెంటమరాజు గోపాల్ రావు**
పీఆర్వో, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు
కాంటాక్ట్: 9494273373

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467